
జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 19, ఫిబ్రవరి 2025 || ఎడిటర్ : మూర్తి సుబ్రహ్మణ్యం



## 'ఆక్వా'కు టెక్నాలజీ జోడిస్తే అద్భుత ఫలితాలు!

- ఏపీకి గ్రోత్ ఇంజన్‌గా నిలవాలి, 30 శాతం గ్రోత్ రేట్ సాధ్యమే
- ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్
- సీడ్, ఫీడ్‌లో జాగ్రత్తలు అవసరం... యాంటీ బయాటిక్స్‌ను పూర్తిగా నియంత్రించాలి
- 10 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం
- కాలుష్యం లేని ఆక్వా దిశగా ఉత్పత్తి దారులు, వ్యాపారులు పనిచేయాలి
- జీఎఫ్ఎస్‌టీ నిర్వహించిన ఆక్వా టెక్ 2.0 కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి, మహానాడు:** టెక్నాలజీ వాడకంతో ఆక్వారంగంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని సీఎం అన్నారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్ధతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్‌రేట్ సాధ్యమేనన్నారు. ఆక్వాలో ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రకృతి సేద్యం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నాయని....ఆక్వాలో కూడా ఆ తరహా విధానాలు అమలు చేయాలన్నారు. ఆక్వా ఫీడ్ విషయంలో తగు మార్పులు చేయాలని సీఎం అన్నారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చేయడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సీఎం చెప్పారు. ప్రస్తుతం నాలుగు లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని...2029-30నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్య రహితంగా ఆక్వా ప్రయాణం సాగాలన్నారు.

ఆక్వాలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్యానికి పరిష్కార మార్గాలు ఉన్నాయని.. వాటిని రైతులు, ఉత్పత్తి దారులు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సాగు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని....అలా కాకుండా ఇష్టానుసారంగా చేస్తానంటే మాత్రం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఆక్వాకు ప్రాధాన్యం అనేది తమ అభిమతమన్న సీఎం... నిబంధనల అమలుకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని...పొల్యూషన్ విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. మూడు రోజుల పాటు విజయవాడలోని హోటల్‌లో జరిగిన ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్ చివరి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. జీఎఫ్ఎస్‌టి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆక్వారంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు,

మిగతా.. 2లో

మగాను భావులు

## ఇదేం 'మగ'ప్రేమ..జగనన్నా?!

- కొడాలి నాని, అవినాష్, వంశీ గ్లామరస్‌గా ఉంటారని జగన్ ఫిదా
- అందుకే వాళ్లను చూస్తే బాబు-లోకేష్‌కు ఈర్ష్య అంటూ అందానికి సరికొత్త భాష్యం
- ఆ ముగ్గురూ తమంత అందంగా ఉండరని తండ్రీకొడుకుల ఆక్రోశమన్న జగన్
- జగన్ 'మగ'ప్రేమపై సోషల్‌మీడియాలో పేలుతున్న వ్యంగ్యాస్త్రాలు
- మగవారి అందాలు మెచ్చుకోవడమేమిటంటూ సెటైర్లు
- అంతకుముందు చిన్నారికి ముద్దుతో జగన్‌కు జనంలో పెరిగిన ఇమేజ్
- తన 'మగప్రేమ' మాటలతో ఆ ఇమేజ్‌ను పదినిమిషాల్లో డ్యామేజీ చేసుకున్నారని వైసీపీ నేతల ఆవేదన

(మూర్తి సుబ్రహ్మణ్యం)



**గోపి:** నీ అందం నన్ను పిచ్చివాడిని చేస్తుంది రాధ. నువ్వు భువి నుంచి దివికి దిగివచ్చిన దేవతలా ఉన్నావు! నువ్వు ఒప్పుకుంటే నా గుండెలో నీ గుడికట్టుకుంటా రాధా!

**రాధ:** నీది ఎంత మంచి మనసు గోపి? నీ విశాల హృదయానికి నేను దాసినయ్యాను. ఐలయ్యు గోపీ!

**రాము:** సీతా.. నువ్వు లేకుండా నేను బతకలేను. మా పెద్దలను ఎదిరించయినా సరే నిన్ను పెళ్లి చేసుకుంటా.

**సీత:** రాము నీ కోసం నేను కూడా మా పెద్దలను ఎదిరించి బయటకు వస్తా. నీ చల్లటి హృదయంలో నాకు ఇంత చోటు ఇస్తే చాలు.

ఇవన్నీ పాతకాలపు బ్లాక్ అండ్ వైట్, ఈస్ట్‌మన్ కలర్ ప్రేమ కథా సినిమాలో.. అక్కినేని నాగేశ్వరరావు, శోభన్ బాబు హీ రోయిన్లను ఉద్దేశించి చెప్పే డైలాగులు. ఇవి ఈ తరానికి తెలియకపోయినా, ఈ టీవీలో వచ్చే పాత సినిమాలు చూసినా అర్థమవుతుంది.

పాత సినిమాలే కాదు. ఈ ట్రెండ్ సినిమా లవ్ స్టోరీలు కూడా దాదాపు అదే ఒరవడిలో ఉంటాయి. కాకపోతే కాస్తంత స్క్రీన్‌ప్లే మారుతుందంతే!

అంతేగానీ..

గోపీ అనే హీరో.. కృష్ణ అనే మరో హీరోనుద్దేశించి కృష్ణా.. నీ అందం నన్ను పిచ్చివాడిని చేస్తోంది అని అనడు.

అలాగే రాము అనే హీరో.. రాజు అనే మరో హీరోనుద్దేశించి.. ఇంత గ్లామరస్‌గా ఉన్న నిన్ను చూస్తే నాకెందుకో ఈర్ష్య కలుగుతోంది. నాకే కాదు. నిన్ను చూస్తే మగాళ్లందరికీ జెలసీ కలుగుతోంది అని అనడు.

అలాగే.. సీత తన మిత్రురాలైన సావిత్రితో అబ్బ.. నువ్వు ఇంత అందంగా ఉన్నావేమిటే.. నీ అందం నన్ను పిచ్చెక్కిస్తోంది అనదు.

విష్ణుప్రియ తన మిత్రురాలయిన శివప్రియతో.. మనం సమాజాన్ని పట్టించు కోవద్దు. ఇద్దరం కలసి ఉందాం అనదు.

ఇలాంటి డైలాగులు ఏ సినిమాలో వినిపించదు. అసలు ఏ రచయితా ఇలాంటి వివర్స్ డైలాగులు రాయడు. హీరో హీరోయిన్‌ను.. హీరోయిన్ హీరోను మాత్రమే ప్రేమిస్తుంది. ఒకరి అందాన్ని మరొకరు పొగుడు కుంటారు. ఒకరు లేకపోతే మరొకరు జీవించలేరని ఆర్తిగా చెప్పుకుంటారు. అంటే ప్రకృతి ధర్మం ప్రకారంగా ముందుకెళుతుంటారన్నమాట!

సీన్ కట్ చేస్తే...

అది విజయవాడ గాంధీనగర్‌లోని జైలు. ఆ లోపల గన్నవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ విచారణ ఖైదీగా ఉన్నారు. దళితులపై దాడి, కిడ్నాప్ తదితర కేసులకు సంబంధించి అరెస్టయి, జైల్లో ఉన్న వంశీని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగనన్న కలిశారు. కేసు పూర్వా పరాలు అడిగి తెలుసుకున్నారు. నీకు నేనున్నా భయపడవద్దని మనోస్థైర్యం ఇచ్చారు.

అంతకంటే ముందు జగనన్నను చూసేం దుకు జనం ఎగబడ్డారు. ఆయనతో కరచాలనం చేసేందుకు పోటీలు పడ్డారు. వారంతా నిజంగా ఆయనను చూసేందుకు వచ్చిన వారే. డబ్బులిచ్చి తోలిన బాపతు కాదు. నిజానికి 40 శాతం ఓట్లు సంపాదించుకున్న జగనన్న పర్యటనలకు, ఎప్పుడూ జనాలకు లోటు ఉండదు. 11 సీట్లు వచ్చినా జగనన్న పర్యటనలకు జనం పోటెత్తుతుంటారు. ఆ క్రేజు-మోజు ఇంకా జగన్‌పై జనంలో ఉందన్నది నిష్ఠుర నిజం.

కొద్దికాలం క్రితం వినుకొండలో హత్యకు గురైన యువనేత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన జగన్‌కు, స్థానిక వైసీపీ నేతలు కూడా ఊహించని ఘన స్వాగతం లభించింది.

మిగతా.. 2లో

మహానాడు ఫోకస్



## పారదర్శకంగా టీచర్ల సీనియారిటీ జాబితా

- జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై తర్వలోనే ప్రజాప్రతినిధులతో వర్క్ షాప్
- జూనియర్ కాలేజీ గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం
- జీవో నెం.42 ద్వారా ఎయిడెడ్ కాలేజీల ఆస్తులు కాజేసేందుకు జగన్ రెడ్డి కుట్ర
- పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై సమీక్షలో నారా లోకేష్

**అమరావతి, మహానాడు:** ఉపాధ్యాయుల బదిలీల విషయంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా టీచర్ల సీనియారిటీ జాబితాలను రూపొందించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్యపై మంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు. జీవో 117కు ప్రత్యామ్నాయ వ్యవస్థపై తర్వలోనే ప్రజాప్రతినిధులకు వర్క్ షాప్ నిర్వహించి వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని అధికారులను

మిగతా.. 2లో



03

తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు




03

కాకినాడకు మరో అర్బన్ పీహెచ్‌సీ!



05

ఎవరినీ వదల.. బట్టలూడదీసి నిలబెడతా



07

వేల ఏళ్ళుగా సనాతన ధర్మం పరిఢవిల్లుతోంది



03

వంశీని జగన్ రెడ్డి పరామర్శించడం సిగ్గు చేటు

## సృజనాత్మకతతో కూడిన విద్యనందించడమే ఏపీ లక్ష్యం

- మంత్రి నారా లోకేష్ సమక్షంలో సింఘానియా గ్రూప్ ఎంఓయు





**అమరావతి, మహానాడు:** జాతీయ విద్యావిధానం లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యానైపుణ్యాల అభివృద్ధి చేసేందుకు సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్ తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ మేరకు ఉండవల్లి నివాసంలో ఏపీ ప్రభుత్వంతో ఈ మేరకు సింఘానియా గ్రూప్ (రేమండ్స్), ఏపీ ప్రభుత్వ ప్రతినిధుల నడుమ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా తొలుత ట్రస్ట్ ఆధ్వర్యాన తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యా యుల పనితీరు, నాణ్యత, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ, జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా, సాంకేతికత అనుసంధానం వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా పాఠశాలల నిర్వహణలో మార్పులు తేవాలని నిర్ణయించారు.

ఐదేళ్ల వ్యవధిలో అమలుచేసే ఈ కార్యక్రమం ద్వారా 1 లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుంది. ఆ తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరిస్తారు. ఈ సందర్భంగా మంత్రి నారా

మిగతా.. 2లో

## రేవంత్ రెడ్డిది సిగ్గు, లజ్జ లేని బతుకు

- గురుకుల పాఠశాలలను నడపడం చేతకాని సన్నాసి రేవంత్ రెడ్డి
- రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ గురించి తప్ప స్టేట్ గురించి ఫికర్ లేదు
- రేవంత్ రెడ్డి నిజాయితీగల మోసగాడు
- రేవంత్ ఇక రేపు మీ పుస్తెలతాడు కూడా ఎత్తుకుపోతడు
- పిల్లనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కూడా ఒక్క రూపాయి పని చేయలేదు
- టకీ టకీ మని రైతు భరోసా ఇస్తనని రేవంత్ రెడ్డి గప్పాల్ కొట్టిండు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు



**అమన్‌గల్:** రియల్ ఎస్టేట్ గురించి తప్ప స్టేట్ గురించి రేవంత్ రెడ్డికి ఎలాంటి పట్టింపు లేదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే .తారకరామారావు. ఎన్నికల తర్వాత కల్వకుర్తి ప్రాంతంలో దాదాపు 1000 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు సంపాదించిన్రన్న కేటీఆర్, ఆ భూముల రేట్లు పెంచుకోవడానికే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని విమర్శించారు. ఇవాళ అమన్ గల్‌లో జరిగిన రైతు మహాధర్నాలో పాల్గొన్న కేటీఆర్, రేపటి రోజున

మిగతా.. 2లో

## తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మారుద్దాం

- తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్‌గా మార్చాలి
- 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలి.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్
- సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారు
- సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం
- ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు
- హెచ్ఐసిసిలో సైబర్ సెక్యూరిటీ కాన్ క్లేవ్ - 2025 (షీల్డ్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్:** దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు

మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 19, ఫిబ్రవరి 2025 ||



# సృజనాత్మకతతో కూడిన విద్యనందించడమే ఏపీ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

లోకేష్ మాట్లాడుతూ... రాబోయే ఎపిలో విద్యారంగాన్ని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు అమలుచేస్తున్న మూస పద్ధతులకు స్వస్తిచెప్పి సృజనాత్మకత పెంపొందించేలా కేజీ టు పీజీ విద్య కరిక్యులమ్ లో సమూల మార్పులు తెస్తున్నామని చెప్పారు. కళాశాల నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

సింఘానియా గ్రూప్ చైర్మన్ గౌతమ్ హరి సింఘానియా మాట్లాడుతూ... విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యవంతంగా తయారు చేయడమే తమ లక్ష్యమని అన్నారు. పిల్లలకు మరింత ప్రభావవంతమైన, ఆకర్షణీయమైన అభ్యసన విధానాల్లో బోధన చేసేందుకు వీలుగా ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు విజయవాడ, వైజాగ్, అమరావతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పాఠ్యాంశాల్లో సాంకేతికతను సమగ్రపరచడం, ఆంగ్లంలో విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా విద్య నాణ్యతను పెంచడం ఈ సహకారం లక్ష్యం.

ఉపాధ్యాయులను ఆధునిక సాంకేతికతతో సన్నద్ధం చేయడంతోపాటు డిజిటల్ సాధనాలను ఉపయోగించేలా శిక్షణ ఇస్తాం. ఆంగ్ల భాషా ప్రావీణ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలకు అవసరమైన అవసరమైన నైపుణ్యాలు కలిగిన విద్యార్థులు తయారవుతారని అన్నారు.

సింఘానియా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరక్టర్ రేవతి శ్రీనివాసన్ మాట్లాడుతూ... విద్య ప్రగతికి పునాది, ఈ భాగస్వామ్యం ద్వారా స్థానిక తరగతి గదులకు ప్రపంచ ఉత్తమ పద్ధతులను పరిచయం చేయడమే మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉపాధ్యాయుల శిక్షణ, సాంకేతికతతో కూడిన అభ్యాసం, ఆంగ్ల ప్రావీణ్యంపై దృష్టి సారించాం. విద్యార్థులను విద్యాపరంగా సుసంపన్నం చేయడమే కాకుండా భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యవంతమైన విద్యను పొందేలా చేస్తుంది. ఈ భాగస్వామ్యం అకడమిక్ ఎక్సలెన్స్, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడానికి దోహద పడుతుంది.

రాబోయే అయిదేళ్ళలో సింఘానియా గ్రూప్ విజయవాడ, కాకినాడ, విశాఖపట్నంలలో ఉపాధ్యాయ శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక అనుసంధానం వంటిపై శిక్షణ ఇచ్చి విద్యాస్థాయిని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేమాండ్స్ ఇండిపెండెంట్ డైరక్టర్ కె.నరసింహమూర్తి, కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ జతిన్ ఖన్నా, సింఘానియా ట్రస్ట్ ప్రిన్సిపాల్ రేవతి శ్రీనివాసన్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ రోహిత్ ఖన్నా, చీఫ్ గార్మెంటింగ్ బిజినెస్ ఆఫీసర్ మనీష్ భారతి, రేమాండ్స్ ఇంజనీరింగ్ బిజినెస్ సిఇఓ గౌతమ్ మైనీ, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ నవీన్ శర్మ, చైర్మన్ సెక్రటరీ అతుల్ ఖేల్కర్ పాల్గొన్నారు.

# తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మారుద్దాం

మొదటి పేజీ తరువాయి..

ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటున్నాం. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను అభినందిస్తున్నా. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా




మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉంది. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నా రని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈ రోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది.

సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఐటి సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాలి. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి.

మేం గత ఏడాది 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించాం. ఈ సౌకర్యాలను ఏర్పాటు చేసిన DGP, సైబర్ బ్యూరో డైరెక్టర్‌ని ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నా. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు TG-CSB బృందాన్ని అభినందిస్తున్నా. తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేందుకు మనమంతా కలిసి పని చేద్దాం. ఇది అత్యంత కీలక సదస్సు. నేరాల విధానం వేగంగా మారుతోంది. సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. సైబర్ క్రైంను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్‌తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదాం..

# ఇదేం 'మగ'ప్రేమ..జగనన్నా?!

మొదటి పేజీ తరువాయి..

అప్పటికీ పోలీసులు బయట నుంచి జనం రాకుండా సరిహద్దుల్లో బారికేడ్లు కూడా కట్టినా, జనం పోలోమంటూ వచ్చేసి, జగన్‌ను కలిసి సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఇది ఎవరికి నచ్చినా నచ్చకపోయినా జగన్‌కు సంబంధించి జనంలో ఉన్న ఇమేజ్‌కు సజీవ సాక్ష్యాలు.

మాజీ ఎంపి నందిగం సురేష్ అరెస్టయి, గుంటూరు సబ్ జైల్లో ఉన్న సందర్భంలో.. ఆయనను పరామర్శించేందుకు వెళ్లినప్పుడూ, జగన్‌కు అదే జనసందోహం నీరాజనం పట్టింది. మీడియాతో మాట్లాడుతున్న జగన్ చేతిని, హటాత్తుగా అక్కడి జైలు మహిళా పోలీసు ముద్దాడిన వైనం విస్మయపరిచింది. అప్పటికి జగన్ పార్టీ ఓడిపోయింది. అధికారంలో లేదు. జగన్ సీఎంగా ఉంటే తనకు ప్రమోషన్ ఇస్తారన్న ఆశ కూడా లేదు. తన ఉద్యోగానికి ఎసరు వస్తుందని తెలిసినా భయపడని ఆ మహిళా పోలీసు, జగన్ చేతిని ధైర్యంగా ముద్దాడటం సామాన్యమేమీ కాదు.

తాజాగా.. జగన్ విజయవాడ జైలులో వంశీని పరామర్శించి వెళ్లే సమయంలో.. ఒక చిన్నారి, తాను జగన్‌ను కలుస్తానని మారాం చేసింది. జగన్‌ను చూస్తూ..జగనన్నా అంటూ చేయి పైకెత్తింది. తండ్రి భుజంపై ఉన్న ఆ చిన్నారిని చూసిన జగన్ తన కారు ఆపించారు. చిన్నారిని



దగ్గరకు పిలిచి ముద్దుపెడితే సంబరపడ్డ ఆ చిన్నారి కూడా, వెళ్లే ముందు జగన్ ఫ్లైయింగ్ కిస్ ఇచ్చి, సెల్ఫీ తీసుకున్న దృశ్యం చానెళ్లలో రోజంతా హోరెత్తిపోయింది. ఇక ఆ చిన్నారి ఆనందానికి హద్దులే లేవనుకోండి.

సరే.. ఆ అమ్మాయిని 'బాలనటి' అని కొందరు, బాగా ట్రైనింగ్ ఇచ్చారు అని ఇంకొందరు, ఐప్యాక్ స్థానంలో వచ్చిన కొత్త సలహా టీమ్ స్క్రీన్‌ప్లే అని మరికొందరు సోషల్‌మీడియా వేదికగా కామెంట్లు పెట్టడం, దానికి వైసీపేయుల నుంచి వచ్చిన కౌంటర్ల జోలికి వెళ్లాల్సిన పనిలేదు.

ఈ వరస సంఘటనలు పరిశీలిస్తే... జగన్ పనయిపోయింది. ఆయన పార్టీ నుంచి అంతా వెళ్లిపోతున్నారు. ఇక ఆ పార్టీలో ఎవరూ మిగిలరంటూ.. సోషల్‌మీడియాలో పోస్టింగులు పెట్టి ఆనందించే వారంతా భ్రమల్లో ఉన్నారని, పార్టీ మాదిరిగానే నేలవిడిచి సాముచేస్తున్నారన్న విషయం మాత్రం స్పష్టం చేసేవే. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా, జగన్‌కు ఇంకా జనంలో క్రేజ్ ఉందని తెలుస్తూనే ఉంది. సద్విమర్శలు చేసే రాజకీయ పరిశీలకుల కోణం అది. ఇప్పటివరకూ జరిగిన జగన్ పర్యటనలే దానికి కొలమానం!

అంతవరకూ బాగానే ఉంది. కానీ వంశీని పరామర్శించి, మీడియాతో జగన్ చేసిన వ్యాఖ్యలే విస్మయం కలిగించి, విమర్శలకు దారితీసేందుకు కారణమయ్యాయి. బయటకు వచ్చిన జగన్.. జైలులో ఉన్న వంశీ అమాయకుడని, నోట్లో వేలు పెడితే కొరకడం కూడా రాని అమాయకుడని.. సరిగ్గా పెన్ను పట్టడమే రాని వంశీ కత్తి ఎలా పట్టుకుంటాడని.. 'గన్నవరం అంబేద్కర్' అయిన వంశీ, దళితులపై ఎలా దాడి చేస్తాడ ని వాదిస్తారనుకున్నారు. వంశీ కుటుంబాన్ని కూటమి సర్కారు వేధిస్తోందని ఆరోపిస్తారనుకున్నారు.

కానీ వాటికి పూర్తి భిన్నంగా.. వల్లభనేని వంశీ, కొడాలి నాని, దేవినేని అవినాష్ అందచందాలు.. వాళ్ల గ్లామరస్ గురించి మాట్లాడటం సొంత పార్టీ నేతలనే ఖంగుతినిపించింది. అందంగా, గ్లామరస్‌గా ఉన్న వాళ్లను చూస్తే చంద్రబాబు-లోకేష్‌కు జెలసీ అని.. వాళ్లంత అందంగా తాము ఉండకపోవడమే తండ్రీ కొడుకుల ఈర్ష్యకు కారణమంటూ జగన్ చేసిన సూత్రీకరణ.. ఆయన వ్యక్తిగత ఇమేజీని భారీగా డ్యామేజీ చేసింది.

"చంద్రబాబు కన్నా గ్లామర్‌గా ఉన్నాడు. లోకేష్ కన్నా గ్లామరస్‌గా ఉన్నాడు. అందుకే కొడాలి నానిని చూస్తే చంద్ర బాబుకు ఆక్రోశం. ఎందుకంటే చంద్రబాబునాయుడు కంటే నాని చక్కగా ఉంటాడు కాబట్టి. అవినాష్ కూడా ఏదో ఒక నాడు టార్గెట్ అవుతాడు. ఎందుకంటే లోకేష్ కంటే చక్కగా ఉన్నాడు కాబట్టి. ఇది చంద్రబాబునాయుడు మనస్తత్వం"అంటూ మగాళ్ల అందం, గ్లామరస్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలు.. ఆయన మానసిక-శారీరక పరిస్థితికి అద్దం పడుతున్నాయంటూ, టీడీపీ సోషల్‌మీడియా సైనికులు శరపరంపరగా వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. కామెంట్లకు తోడు సినిమా పాటలు పెడుతూ, జగన్‌ను ర్యాంగింగ్ చేస్తున్నారు.

"ఈ మగ ప్రేమ ఏమిటి జగనన్నా.. వాళ్లు నీకు అంత బాగా నచ్చారా జగనన్నా.. ఆ గుడివాడ గడ్డంలో ఏం నచ్చింది భయ్యా?.. ఆ బెజవాడ పకోడీ అంత బాగున్నాడా బాసూ?.. ఎవరైనా ఆడాళ్లను ప్రేమిస్తారు. నువ్వేంది భయ్యా?.. ఈ ప్రపంచంలో గుడివాడ గడ్డం, బెజవాడ పకోడి బాగుంటారని మెచ్చుకుంది నువ్వొక్కడివే బ్రో.. 'మగప్రేమ' పేరుతో త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమా తీస్తే దానికి జగన్ హీరోగా, వంశీ, నాని, అవినాష్‌ను సైడ్ హీరోలుగా పెట్టాల్సిందే" నంటూ టీడీపీ సోషల్‌మీడియా సైనికులు తెగ ఎకసెక్కాలాడుతున్నారు.

దీనితో రావలసిన మైలేజీ రాకపోగా, కొనితెచ్చుకున్న 'కొత్త ముద్ర'తో వైసీపేయులు తెగ ఇదయిపోతున్నారు. జగన్‌కు సరైన సలహాదారులు లేరనే ఇప్పటివరకూ అనుకున్నామని.. కానీ సరైన స్క్రిప్టు రైటర్లు కూడా లేరన్న విషయం, ఇప్పుడే తెలిసిందని జగనన్న వీరాభిమానులు తలపట్టుకుంటున్నారు. ఏదేమైనా.. తనను కలవాలన్న ఒక చిన్నారిని దగ్గరకు పిలిచి ముద్దుపెట్టి, చిన్నారి పెదవులపై చిరునవ్వులు చిందించేలా చేసి తెచ్చుకున్న తిరుగులేని బోలెడెంత ఇమేజ్‌ను.. జగనన్న తన 'మగప్రేమ' మాటలతో మరికొన్నేళ్లు చెరిపేసుకోలేనంత, డ్యామేజీ చేసుకున్నారన్నది జగనాభిమానుల ఆవేదన.

# 'ఆక్వా'కు టెక్నాలజీ జోడిస్తే అద్భుత ఫలితాలు!

మొదటి పేజీ తరువాయి..



సమస్యలు, పరిష్కారాలు, పాలసీలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చించారు.

రైతులు, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రేడర్లుతో పాటు నిపుణులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రానికి ఆక్వాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలు, అధిగమించాల్సిన అవరోధాలపై ఈ సదస్సుల్లో చర్చించారు. రైతులను చైతన్య పరిచేలా... టెక్నాలజీ వాడకం పెంచేలా మూడు రోజుల పాటు పలు అంశాలపై ఇక్కడ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

### ఆక్వాసాగుకు రాష్ట్రం అనుకూలం

ఆక్వా రంగంపై నాకు ప్రత్యేక మైన శ్రద్ధ ఉంది. ఏపీ రాష్ట్రం ఆక్వా సాగుకు అత్యంత అనుకూలం. 2014-19 మధ్య కాలంలో నాడు ఆక్వా రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. రాష్ట్ర జీవీఎ(స్థూల విలువ జోడింపు)లో 8.8 శాతం ఆక్వా వాటాగా ఉంది. వియత్నాం వంటి దేశాల్లో మన కంటే తక్కువ ప్రొడక్షన్ ఉన్నా...వాల్యుయేషన్ లో వాళ్లు ముందు ఉన్నారు. వియత్నాం ఆక్వా ఉత్పత్తుల్లో 3.9 మిలియన్ టన్నుల ఎగుమతులతో 13 బిలియన్ డాటర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్





మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తూ 3 బిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయి. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. దీనికి పరిష్కారం వేస్ట్ టు వెల్త్. దీని ద్వారా సమస్యలు పరిష్కారం చూపవచ్చు' అని సీఎం అన్నారు

### ప్రభుత్వం నుంచి అన్నిరకాల ప్రోత్సాహం

1995లో నాడు ఐటీ అన్నాను..నేడు ఏఐ అంటున్నాను. మనం టెక్నాలజీని స్వాగతించాలి. ఖర్చులు తగ్గించుకునేందుకు, నాణ్యత పెంచేందుకు ఏఐను ఆక్వారంగంలోనూ విరివిగా వాడాలి. రొయ్యల రైతులు రకరకాల వైరస్‌ల కారణంగా నష్టపోతుంటాయి. వీటి సమాచారాన్ని ఏఐ ద్వారా విశ్లేషించి ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందనేది కూడా తెలుసుకోవచ్చు. తద్వారా సరైన మందులతో ముందుగానే తగు చర్యలు తీసుకోవచ్చు. ఏఐ అనేది నేను చెపుతుంటే కొందరు అర్థం చేసుకోవడం లేదు. కానీ, తప్పదు ఏఐ టూల్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకుంటేనే సత్వర ఫలితాలు వస్తాయి. డాటా ఆధారంగా రాబోయే రోగాన్ని ముందే కనిపెట్టి చెప్పవచ్చు. మరోవైపు పంటల ఉత్పత్తితో పాటు...ప్రాసెసింగ్ ఉంటేనే అగ్రో బేస్డ్ ఇండస్ట్రీకి భవిష్యత్ ఉంటుంది. ఆ దిశగా జరిగే ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా పోత్సాహం అందిస్తుంది అని సిఎం అన్నారు.

### సాగులో మార్పుతోనే అధిక ఆదాయం

ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఆక్వా, హార్టికల్చర్, పామాయిల్, కోకో పంటల సాగుతో మంచి ఫలితాలు వస్తున్నాయి. దీన్ని రైతాంగం అర్థం చేసుకుని సాగులో మార్పులు చేయాలి. అలాగే డెయిరీ మీద కూడా ఎక్కువ మంది ఆధారపడుతున్నారు. సామాన్య ప్రజల ఎకనమిక్ యాక్టివిటీకి పశుసంపద ఉపయోగపడుతుంది. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది.

ఏ ఆహారం ఎక్కడ ఉత్పత్తి అయ్యింది....దాని వివరాలు కూడా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. తద్వారా ఆయా పంటలకు, ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి దానికి అనుగుణంగా ఇప్పటినుంచే పనిచేస్తే ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి అన్నారు.

# పారదర్శకంగా టీచర్ల సీనియారిటీ జాబితా

మొదటి పేజీ తరువాయి..

ఆదేశించారు. త్వరలో చేపట్ట నున్న డీఎస్సీ నిర్వహణ సన్నద్ధతపైనా సమావేశంలో కూలంకుషంగా చర్చించారు.

### జూనియర్ కాలేజీ గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాల పెంపుపై త్వరలోనే సానుకూల నిర్ణయం

జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాలు పెంచాలనే డిమాండ్ పై సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో నూతన సిలబస్ ను ప్రవేశపెట్టనున్నట్టు అధికారులు మంత్రికి వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జూనియర్ లెక్చరర్ల బదిలీలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. అదే విధంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఈ నెల 20వ తేదీన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో కలిసి మంత్రి నారా లోకేష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించనున్నారు.

### జీవో 42 ద్వారా 80 కాలేజీలు మూతపడ్డాయి

జీవో 42 ద్వారా జరిగిన విధ్వంసంపై సమా వేశంలో చర్చించారు. జగన్ రెడ్డి అనాలోచితంగా తీసుకువచ్చిన జీవో 42 ద్వారా 80 ఎయిడెడ్ కాలేజీలు మూతపడ్డాయి. జీవో జారీకి ముందు 137 కాలేజీలు ఉండగా.. అనంతరం 57కి తగ్గాయి. దీనివల్ల విద్యార్థులకు తీవ్రంగా నష్టం జరిగింది. ఎయిడెడ్ కాలేజీల ఆస్తులు కాజేసేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని జీవో 42 ద్వారా జరిగిన నష్టాన్ని భర్తీ చేసేలా పాలసీని రూపొందించాలని, అలాగే ఎయిడెడ్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి ఆదేశించారు.

### నైపుణ్య గణనకు నిపుణుల సలహాలు స్వీకరించండి

నైపుణ్య గణనపైనా సమావేశంలో చర్చించారు. నిపుణుల సలహాలతో నైపుణ్య గణన కార్యక్రమాన్ని మరింత సమర్థంగా తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశించారు. స్కిల్ సెన్సెస్ ను సులభతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారాన్ని అనుసంధానించాలని సూచించారు. యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా స్థాయిలో జిల్లా ఉపాధి కల్పనా అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, సీడ్ యాప్ పరిధిలో ఉన్న జిల్లా మేనేజర్ విధులను సమగ్రంగా పరిశీలించి ఏకీకృత వ్యవస్థ తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ వి.విజయ్ రామరాజు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిది సిగ్గు, లజ్జ లేని బతుకు

మొదటి పేజీ తరువాయి..

ఆడబిడ్డల పుస్తెల తాళ్లు కూడా తెంపుకుపోయే దరిద్రపు పాలన రాష్ట్రంలో ఉందన్నారు. తెలంగాణ ప్రజలను విజయవంతంగా మోసం చేస్తున్న రేవంత్ కు బుద్ధి చెప్పే పని కల్వకుర్తి నుంచే మొదలుకావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

420 దొంగ హామీలు ఇచ్చి నంగనాచి మాటలు చెప్పి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండు. కొడంగల్ లో రేవంత్ రెడ్డి ఎవరికి న్యాయం చేయలేదు. అక్కడ ఎవరికి రైతుబంధు రాలేదు. రుణమాఫీ కాలేదు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వలేదు. ఆడబిడ్డలకు 2500 రూపాయలు కూడా ఇవ్వలేదు. సొంత నియోజకవర్గంలో ఒక్క పని చేయలేదు. పుట్టి పెరిగిన పిల్లనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కూడా ఒక్క రూపాయి పని చేయలేదు.

కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక రాజు లాగా రైతు ఎవరి దగ్గర చేయి చాపకుండా బ్రహ్మాండంగా బతికిండు. పదేళ్లు మోటార్లు కాలలేదు. ట్రాన్స్ఫార్మర్లు పేలలేదు. పదేళ్లు రైతులు ఎవరి దగ్గర అప్పులు అడిగే పరిస్థితి లేకుండే. నాట్లేసే టైం కి టింగు టింగు మని రైతుబంధు పైసలు పడుతుండే.టకీ టకీ మని రైతు భరోసా ఇస్తనని రేవంత్ రెడ్డి గప్పాల్ కొట్టిండు. కానీ రూపాయి కూడా ఇవ్వలేదు.

కేసీఆర్ కంటే ఎక్కువగా రైతు భరోసా 15000 ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పిండు కానీ 10 శాతం మంది రైతులకు కూడా ఇవ్వలేదు. సోనియా జన్మదినం సందర్భంగా రుణమాఫీ ఒకేసారి రెండు లక్షలు చేస్తానని చెప్పిండు. కానీ ఇప్పటివరకు చారన రుణమాఫీ కూడా చేయలేదు. 500 బోనస్ 10% మంది కూడా పడలేదు. ఆడబిడ్డలకు అరచేతిలో స్వర్గం చూపించిండు. పిల్లనిచ్చిన అత్తగారి ప్రాంతంలోనీ ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ప్రతినెలా 2500 రూపాయలు ఇస్తున్నాడేమో అనుకున్నా. అయితే అత్తగారి ప్రాంతాన్ని కూడా మోసం చేసిండు.

ఈ 14 -15 నెలలు 35 సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టడంతోనే రేవంత్ రెడ్డికి సరిపోయింది. కానీ ఢిల్లీ నుంచి 35 పైసలు కూడా తేలేదు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రివర్స్ మైగ్రేషన్ తో వేరే రాష్ట్రాల కూలీలు పాలమూరుకు వచ్చి పనిచేసేవారు. మొన్న తలుపులు ఎత్తుకుపోయిండు. నిన్న స్టార్టర్లు ఎత్తుకుపోయిండు. ఇక రేపు మీ పుస్తెలతాడు కూడా రేవంత్ రెడ్డి ఎత్తుకుపోతడు.

రేవంత్ రెడ్డి దొంగ అని ఎలక్షన్ల ముందు చెప్పినం. తెలంగాణ మొత్తం ఇప్పుడు రేవంత్ రెడ్డి మోసాన్ని తెలుసుకుంది. రైతుకు కులం లేదు మతం లేదు. 70 లక్షల మంది రైతులను కేసీఆర్ పదేళ్లు కడుపులో పెట్టుకొని చూసుకున్నారు. 73000 కోట్ల రూపాయల రైతుబంధు పైసలు రైతుల ఖాతాల్లో వేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఈ భారత దేశంలో కెసిఆర్ ఒక్కరే. స్వతంత్ర భారతదేశ చరిత్రలో రైతు చనిపోతే అతని కుటుంబానికి 5 లక్షల భీమా ఇచ్చిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.

మేనమామ లెక్క ఆడబిడ్డ పెండ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష రూపాయలు ఇచ్చిండు. 200 రూపాయల పెన్షన్ ను పదిరెట్లు పెంచి 2000 రూపాయలు చేసిండు కేసీఆర్.

రేవంత్ రెడ్డి నిజాయితీగల మోసగాడు. రేవంత్ రెడ్డిది సిగ్గు ,లజ్జ లేని బతుకు కాబట్టే తెలంగాణ ప్రజలు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నా కూడా పట్టించుకోకుండా ఉంటున్నడు.

42% రిజర్వేషన్ల పేరుతో బీసీలను రేవంత్ రెడ్డి మోసం చేసిండు. రైతు భరోసా 15000 ఇస్తానని అన్నదాతలను మోసం చేసిండు.12000 ఇస్తానని రైతు కూలీలను మోసం చేసిండు. నెలకు 2500 ఇస్తానని ఆడబిడ్డలను మోసం చేసిండు. చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానన్నాడు. లగ్గం చేసుకుంటే తులం బంగారం ఇస్తా అనీ వాళ్లను మోసం చేసిండు. ఇలా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి విజయవంతంగా మోసం చేస్తూనే ఉన్నాడు.

కాంగ్రెస్ 420 పాలనలో 430 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గురుకుల పాఠశాలలను నడపడం చేతకాని సన్నాసి రేవంత్ రెడ్డి. ఇప్పటికి 56 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు



చేసుకోవడం విషాదకరం. కాంగ్రెస్ దరిద్రపు పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. ఎన్నికలకు ముందు కెసిఆర్ రైతుబంధు కోసం ఉంచిన పైసల్నే రేవంత్ రెడ్డి వేసిండు అంతేకానీ ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క రూపాయి కూడా రైతు భరోసా కింద ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒక్కో ఎకరానికి 17500 రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకొని తెలంగాణ ప్రజలు నిలదీయాలి.

ఎన్నికల తర్వాత దాదాపు 1000 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులు సంపాదించిండ్రు. ఆ భూముల రేట్లు పెంచుకోవడానికి ఇప్పుడు కొత్తగా పెద్ద రోడ్డు వేయాలని ప్లాన్ చేస్తున్నాడు. రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ గురించి తప్ప స్టేట్ గురించి ఫికర్ లేదు. 600 కోట్ల రూపాయలు ఇస్తే సర్పంచుల పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కారం అవుతుంది. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచిస్తున్న రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే పని కల్వకుర్తి ప్రాంతం నుంచే మొదలుపెట్టాలి.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
03
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 19, ఫిబ్రవరి 2025






## తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు

- బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు
- బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్‌తో అవగాహన ఒప్పందం




**హైదరాబాద్,మహానాడు:** స్టార్టప్‌ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్, బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం హెచ్ఐసీసీలో గో యాస్ హబ్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం టీ హబ్ ఫౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్‌లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారం పంచుకుంటాయి.

మార్కెట్ యాక్సెస్‌తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై రెండు సంస్థలు కలిసి పని చేస్తాయి. మన దేశంతో పాటు బ్రెజిల్ స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయనుంది.

## కాకినాడకు మరో అర్బన్ పీహెచ్‌సీ!

- ఆసుపత్రి భవనాన్ని రూ.2 కోట్లతో నిర్మించిన సీపోర్టు లిమిటెడ్ కంపెనీ
- ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి, మహానాడు:** కాకినాడ నగరంలో ప్రజల ప్రాథమిక ఆరోగ్య అవసరాల్ని తీర్చేందుకు



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కొత్త పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని(యుపిహెచ్ సి)ని మంజూరు చేశారు. ఈ కొత్త ప్రాథమిక పట్టణ ఆరోగ్య కేంద్రానికి అవసరమైన భవనాన్ని అన్ని వసతులతో దాదాపు రూ.2 కోట్ల ఖర్చుతో కాకినాడ సీపోర్టు లిమిటెడ్ కంపెనీ నిర్మించి నగరపాలక సంస్థకు బదిలీ చేసింది. ఈ భవనంలో కొత్త యుపిహెచ్ సిని నిర్వహించేందుకు మంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు కాకినాడ నగరంలో 14 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి.

కాకినాడలోని దుమ్మాలపేటో ఈ కొత్త యుపిహెచ్ సి ఏర్పాటుతో నగరంలో ప్రతి 25 వేల మంది జనాభాకు ఒక యుపిహెచ్ సి అందుబాటులో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నియమాల మేరకు ప్రతి 50 వేల పట్టణ జనాభాకు ఒక యుపిహెచ్ సి ఏర్పాటు చేయాలి. అయితే, రాష్ట్రంలో ప్రతి 25 వేల మంది జనాభాకు ఒక యుపిహెచ్‌సి సేవలం దిస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో 560 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సేవలందిస్తున్నాయి. ప్రతి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక డాక్టరు, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఒక ఫార్మసిస్టు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ తో పాటు పరిశుభ్రత నిర్వహణ కోసం మరొక సిబ్బంది ఉంటారు. ప్రాథమిక వైద్య సేవల్ని అందించేందుకు అవసరమైన పరికరాలు, ఇతర ఏర్పాట్లు కల్పించడానికి దాదాపు రూ.15 లక్షలు ఖర్చవుతుంది.


## వంశీని ఏ మొహం పెట్టుకుని పరామర్శిస్తావ్ జగన్ రెడ్డి?

- మాజీ సీఎంకు ప్రశ్నలు సంధించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్

**మంగళగిరి:** జైలులో ఉన్న దళిత వ్యతిరేకి, మహిళా ద్రోహి వంశీని పరామర్శించేందుకు వచ్చారా..? జగన్. దోపిడిదారుడు వంశీని ఎందుకు ములాఖత్ అయ్యారో సమాధానం చెప్పాలని మంగళవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కొన్ని ప్రశ్నలను సంధించారు. దళిత ఉద్యోగి సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి హింసించి హత్య చేస్తానని బెదిరించి ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీని దిక్కరించిన వంశీని ఏ మొహం పెట్టుకుని పరామర్శిస్తావ్ జగన్ రెడ్డి.. నీకు దళితుల కన్నా నేరస్తుడు ఎక్కువైపోయాడా..?

ప్రజాస్వామ్య దేవాలయం అసెంబ్లీలోనే దుశ్యాసునిలాగా మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచిన నేరస్తుడిని ఏరకంగా పరామర్శిస్తావ్ జగన్ రెడ్డి..? మహిళల వ్యక్తిత్వం కన్నా నేరస్థుడు వంశీ ఎక్కువైపోయాడా..? గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిలువున తగలబెట్టించి గన్నవరం మహిళ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి వారాల తరబడి హింసించిన వంశీని ఎలా పరామర్శిస్తావ్ జగన్ రెడ్డి..? తల్లి, చెల్లిపై అసభ్యకరంగా పోస్టులు పెట్టించిన మీకు.. ఇతర మహిళలపైన గౌరవం ఉంటుందా..? సంకల్ప సిద్ధి చిట్స్ ఫండ్స్ 16 వేల మంది కుటుంబాలను రోడ్డున పడేసిన వంశీని ఎలా పరామర్శిస్తావ్ జగన్ రెడ్డి..? పట్టిసీమ గట్టు మట్టిని అక్రమంగా తరలించి రైతుల ద్రోహిని ఎలా పరామర్శిస్తావ్ జగన్ రెడ్డి..?

గన్నవరం నియోజకవర్గం ప్రజలకు 11 వేల దొంగ ఇళ్ల పట్టాలు ఇచ్చి సొంత ఇంటి కలను దూరం చేసిన వంశీని ఏవిధంగా మద్దతు పలుకుతావ్ జగన్ రెడ్డి..? బాపులపాడు, గన్నవరం, మండవల్లి



ప్రాంతాల్లో చెరువులను, కొండలను అక్రమంగా తవ్వించి అమ్ముకున్న గ్రావెల్స్ మాఫియా వంశీకి జగన్ మద్దతు ఎలా మద్దతు ఇస్తాడు..? ఎయిర్ పోర్టు భూములను సైతం కబ్జా చేసిన వంశీని ఎందుకు కలుస్తు న్నారో అత్మపరిశీలన చేసుకో జగన్ రెడ్డి.. విజయవాడ రూరల్ మండ లంలో ఉన్న 9 గ్రామాల్లో ఒక్క లే అవుట్ లో కూడా కామన్ సైట్‌ను కబ్జా చేసిన వంశీని ఎందుకు పరామర్శిస్తున్నావ్ జగన్ రెడ్డి..?

## ఐదేళ్ల అధికారంతో ఆంధ్రాను అంధకారంలోకి నెట్టేశారు

- జగన్ అసమర్థ పాలనతో రాజధాని లేకుండా పోయింది
- భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని పునర్నిమిస్తున్నాము
- వైసీపీ నియంతృత్వ పోకడలతో అమరావతి, పోలవరం నిర్మాణ వ్యయం రెట్టింపు
- ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాము
- ఏడు నెలల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం చరిత్రాత్మక అవసరం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి, మాచర్ల :** ఒక్క అవకాశం అంటూ వచ్చి... ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను అంధకారంలోకి నెట్టేశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ పల్నాడు జిల్లా పరిధిలోని మాచర్ల నియోజకవర్గంలో మంత్రి గొట్టిపాటి మంగళవారం నాడు ప్రచారం నిర్వహించారు.

నియోజకవర్గ పరిధిలోని కారంపూడి, చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి., అక్కడి ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం చరిత్రాత్మక అవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటూ ఎంతో విలువైనదని... ఒక్క ఓటు కూడా వృధా కాకుండా పోలింగ్ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక నేతలకు దిశా నిర్దేశం చేశారు.

సాధారణ ఎన్నికలకు భిన్నంగా బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థులకే వేసే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. జగన్ విధ్వంస పాలన నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం భావితరాల భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్ పునర్నిమాణం చేపట్టిందని వివరించారు.

### వైసీపీ నేతల ఆదాయం ఘనం... ప్రజలపై రెట్టింపు భారం...

ఎన్నికల ప్రచారం అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయిల అప్పులతో రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టేశారని తెలిపారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో వైసీపీ నేతలు అక్రమంగా కోట్ల రూపాయిల ప్రజా ధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. అదే సమయంలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం రెట్టింపయ్యిందన్నారు. కనీసం రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేశారని విమర్శించారు. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం నిర్మాణాల వ్యయం కూడా రెట్టింపు అయ్యిందని మంత్రి వాపోయారు.

ప్రస్తుతం డయాఫ్రం వాల్ నిర్మాణానికి వెయ్యి కోట్ల రూపాయిలు ఖర్చు అవుతుందని, ఇది గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఒక్క నిదర్శనం మాత్రమేనని పేర్కొన్నారు. అన్ని వ్యవస్థలనూ జగన్ అండ్ కో భ్రష్టు పట్టించారని స్పష్టం చేశారు. నింగి నుంచి నేల వరకు అన్నట్లు... ఇసుక, మట్టి, గనులు, తీర ప్రాంతాలు, ప్రకృతి వనరులనూ ఐదేళ్లు అడ్డగోలుగా దోచేశారని ఆయన మండి పడ్డారు. ప్రజలు అధికారం ఇస్తే... రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని మండి పడ్డారు. ఇంత చేసినా... ఇంకా జగన్ దుర్మార్గపు ఆలోచనలతో అబద్ధాలు చెబుతున్నారని, ప్రజలందరూ ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి సూచించారు.

### వైసీపీ ప్రభుత్వంలో నెలవారీ జీతాలూ గగనమే....

గడిచిన ఏడు నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మంత్రి గొట్టిపాటి వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నెలవారీ జీతాలు ఎప్పుడూ క్రమపద్ధతిలో ఇవ్వలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు, లక్షలాది మందికి పెన్షన్లను.. ప్రతి నెలా ఒకటో తారీఖున జమ చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామన్నారు. వెయ్యి కోట్లతో రోడ్లకు మరమత్తులు చేశామని వెల్లడించారు.

రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణాలను పునఃప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసమయ్యాని చెప్పారు. సీఎం చంద్రబాబు దార్శనికతతో రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటుదని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కుకు సీఎం చంద్రబాబు చొరవతోనే కేంద్రం రూ.10 వేల కోట్లు కేటాయించిందన్నారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనతో రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా... ప్రజా సంక్షేమంలో రాజీ లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటేసి వారిని గెలిపించాలని కోరారు. కృష్ణా, గుంటూరు జిల్లాల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలని మంత్రి గొట్టిపాటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## వంశీని జగన్ రెడ్డి పరామర్శించడం సిగ్గు చేటు

- ఎన్నికల్లో ప్రజలు వాతలు పెట్టినా జగన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదు
- వంశీ అరాచకాలను ప్రశ్నించిన మా పార్టీ బీసీ నాయకుడు దొంతు చిన్నాపై వైసీపీ మూకలు దాడి చేస్తే దానిపై ఫిర్యాదు చేసేందుకు నేను పోలీసు స్టేషన్‌కు వెళ్ళాను
- కర్రలు, రాడ్లు, పెట్రోల్ సీసాలతో నన్ను చంపేందుకు జగన్ రెడ్డి గూండాలు ప్రయత్నించారు
- తొట్లవల్లూరు పీఎస్‌ను ఖాళీ చేయించి జగన్ రెడ్డి ప్రైవేట్ గూండాలను పంపి నాపై దాడి చేయించిన జగన్ రెడ్డి నేడు మూడు సింహాల గురించి మాట్లాడడం హాస్యాస్పదం
- దళిత యువకుడు సత్యవర్ధన్‌ను వంశీ కిడ్నాప్ చేసినట్లు సీసీ పుటేజ్‌తో రుజువు చేశాం. దీనిపై జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం

**అమరావతి:** దళిత యువకుడిని కిడ్నాప్ చేసి బెదిరించి, తప్పుడు వాగ్మూలం ఇచ్చేలా ప్రేరేపించిన వంశీని జగన్ రెడ్డి పరామర్శించడం సిగ్గు చేటు అని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం మండిపడ్డారు.

మంగళవారం టీడీపీ కేంద్రకార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశాంలో ఆయన మాట్లాడుతూ...."అరాచకవాదితో ములాఖత్ అయ్యి బయటకు వచ్చి మీడియాతో పచ్చి అబద్ధాలాడాడు. ఐదేళ్లు నిస్సుగ్గగా అబద్ధాలాడారు కాబట్టే ఎన్నికల్లో వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారు. ప్రజలు వాతలు పెట్టినా జగన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదు. ఇంకా అవే అబద్ధాలు అల్లుతున్నాడు. గన్నవరంలో ఫిబ్రవరి 20, 2023 జరిగిన సంఘటనను పూర్తిగా వక్రీకరించి, అవాస్తవాలను జోడించి ప్రజలను తప్పుదారి పట్టించాలని జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నాడు.

అకారణంగా నేను గన్నవరం వెళ్ళి, వందలమంది కార్యకర్తలను వెంటేసుకొని గన్నవరం వైసీపీ కార్యాలయంపై దాడికి వెళ్ళినట్లు జగన్ రెడ్డి కళ్లబొల్లి కబుర్లు చెప్తున్నాడు. వంశీ అరాచకాలను ప్రశ్నించిన మా పార్టీ సీనియర్ బీసీ నాయకుడు దొంతు చిన్నా గారి ఇంటిపై ఫిబ్రవరీ 20, 2023 ఉదయం దాడి చేసి ఆయన వాహనాన్ని ధ్వంసం చేశారు. మా పార్టీ బీసీ సోదరుడికి అండగా నిలబడేందుకు వైసీపీ మూకల దాడిపై ఫిర్యాదు చేసేందుకు నేను, ప్రస్తుత గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి గారు, దొంతు చిన్న గారిని వెంటబెట్టుకొని పోలీసు స్టేషన్‌కు వెళ్ళాం. బీసీలకు రక్షణగా నిలిబడేందుకు వెళ్ళాం" అని తెలిపారు.

### పోలీసుల కర్తవ్యం, శాంతి భద్రతలు గురించి జగన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం...

"వైసీపీ హయాంలో ఫిర్యాదు చేసినా నేరమే. గన్నవరంలో వల్లభనేని వంశీ చేసిన అరాచకాలు, మా యువనాయకుడు లోకేష్ గారిపై



ఇష్టానుసారంగా నోరుపారేసుకున్నాడు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహానుభావుడు ప్రాతినిధ్యం వహించిన నియోజక వర్గానికి వంశీ చెడ్డ పేరు తీసుకువచ్చాడు. గొప్ప గొప్ప వ్యక్తులు పెట్టిన ఉమ్మడి కృష్ణా జిల్లాను అరాచ కాలు, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మరుస్తుంటే వాటిని అడ్డుకునేందుకు నేను గన్నవరం వెళ్ళాను. వందలమందితో నేను వైసీపీ కార్యాలయంపై దాడికి వెళ్ళానని జగన్ రెడ్డి అంటున్నాడు... మా కార్యాలయంపై దాడి జరిగినట్లు ఆధారాలు ఉన్నాయి. వారి కార్యాలయంపై నేను దాడికి చేసినట్లు చిన్న మట్టిగడ్డనైనా ఎందుకు చూపించలేదు?

కర్రలు, రాడ్లు, పెట్రోల్ సీసాలతో నాపై జగన్ రెడ్డి మూకలు నన్ను చంపే ప్రయత్నిం చేశారు. నా బాడీగార్డ్స్ నన్ను రక్షించారు. మాపై దాడి చేసి తిరిగి మాపైనే కేసులు పెట్టి వేధించారు. అక్కడనుంచి నేను బయటపడితే పోలీసులు నన్ను అదుపులోకి తీసుకొని తొట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. జగన్ రెడ్డి పథకం ప్రకారం స్టేషన్‌లో కరెంట్ కట్ చేయించి స్టేషన్‌ను ఖాళీ చేయించి జగన్ రెడ్డి ప్రైవేట్ గూండాలను పంపి నాపై దాడి చేశారు. థర్డ్ డిగ్రీ టార్చర్‌కు వేదికగా పోలీస్ స్టేషన్‌లను జగన్ రెడ్డి మార్చాడు.

టీడీపీ మహిళా నాయకురాలు కళ్యాణిపై అక్రమ కేసులు బనాయించి ఇంటికెళ్ళి మహిళ అని కూడా చూడకుండా దుస్తులు మార్చుకోనివ్వకుండా ఆమెను బలవంతంగా అరెస్ట్ చేసి వేధించారు. జగన్ రెడ్డి అతిక్రమించిన చట్టం లేదు. నేడు మూడు సింహాలు, పోలీసుల కర్తవ్యం, చట్టాలు, శాంతి భద్రతలు గురించి జగన్ రెడ్డి పాఠాలు చెప్తున్నాడు" అని అన్నారు.

### బీసీ, ఎస్సీ, ఎస్టీలపై జగన్ రెడ్డి దమనకాండ...

"గన్నవరం సంఘటన జరగకముందే దాదాపు 30 బీసీ నాయకులను జగన్ రెడ్డి పొట్టనబెట్టుకు న్నాడు. నడి రోడ్డున అతికిరాతకంగా తోట చంద్రయ్య పీక కోసి చంపిన మాట వాస్తవం కాదా? నందం సుబ్బయ్య, డా.సుధాకర్, డా.అనితా రాణి వంటి వారిని పొట్టనబెట్టుకున్నాడు. జగన్ రెడ్డి హయాంలో బీసీలు, ఎస్సీ, ఎస్టీలను ఊచకోత కోశాడు. వారికి అండగా నిలబడాలని చంద్రబాబు గారు పిలుపుని చ్చారు. జగన్ రెడ్డి హయాంలో బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అండగా ఎవరు నిలబడినా వారిని నేరస్తులుగా జగన్ రెడ్డి ముద్రించాడు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపి డోర్ డెలివరీ చేసిన వారికి అండగా నిలబడ్డాడు.

దళిత బిడ్డ వరప్రసాద్‌కు శిరోముండనం చేశారు. ఇన్ని రకాలుగా జగన్ రెడ్డి వేధించారు. నేడు దళిత వర్గానికి చెందిన యువకుడిని కిడ్నాప్ చేసి వేధించిన వ్యక్తిని పరామర్శించేందుకు జగన్ రెడ్డి వెళ్ళాడు. బలహీన వర్గాల వారిపై ఎవరు దాడి చేసినా నేను అండగా ఉంటా.. దళిత బిడ్డలను ఎవరు కిడ్నాప్ చేసినా నేను తోడు ఉంటాననే మెసేజ్ ఇవ్వడానికా జగన్ రెడ్డి నువ్వు ములాఖత్ అయ్యింది?" అని ప్రశ్నించారు.

దళిత బిడ్డను కిడ్నాప్ చేసి, తాను ఉంటున్న ఇంటికే తీసుకువెళ్ళిన సీసీ ఫుటేజ్‌ను విడుదల చేశాం. ఇప్పుడు వంశీ ఉత్తముడని, ఏ పాపం తెలియదని జగన్ రెడ్డి చెప్పగలడా? దళితులపై దాడులు జరుగుతుంటే చూస్తే ఉండే ప్రభుత్వం కాదు. బీసీలు, దళితులపై చిన్న గీత పడినా ఉపేక్షించేది లేదు. ఈ క్రమంలోనే వంశీని అరెస్ట్ చేశాం. చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.



## జగన్.. బెదిరింపు వ్యాఖ్యలు మానుకోవాలి

- పోలీసు అధికారుల సంఘం

**విజయవాడ:** మాజీ సీఎం జగన్ పోలీసులపై బెదిరింపు వ్యాఖ్యలు మానుకోవాలని ఏపీ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు హితవు పలికారు. పోలీసులనుద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయని, పోలీసు అధికారులు రిటైర్ అయిన తర్వాత కూడా వారిని తీసుకొచ్చి బట్టలూడదీసి నిలబెడతామని మాట్లాడటం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పోలీసుల మనోభావాలు, ఆత్మస్థైర్యం దెబ్బతినే విధంగా బెదిరింపుగా వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు గత ఎనిమిది నెలల కిందట తమ ప్రభుత్వంలో పని చేసిన వారేననే విషయాన్ని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాలకు, వర్గాలకు, రాగద్వేషాలకు అతీతంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారి పోయిందని వ్యాఖ్యానించడం అత్యంత దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

పోలీసులు ఎప్పుడూ చట్టానికి, ధర్మానికి, న్యాయానికి, సత్యానికి సంకేతాలైన ఆ నాలుగు సింహాలకే సెల్యూట్ చేస్తారని స్పష్టం చేశారు. చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించని వారికి సెల్యూట్ చేయరన్నారు. జగన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని జిల్లా జైలులో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ములాఖత్‌లో మంగళవారం.. జగన్ కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... వంశీని తప్పుడు కేసుల్లో అన్యాయంగా ఇరికించారని ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 19, ఫిబ్రవరి 2025 ||



# రంజాన్ చంద్రుడు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

- ఇమాములు, మౌజన్లకు 6 నెలల గౌరవ వేతనం రూ. 45 కోట్లు విడుదల
- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



అమరావతి: రాష్ట్రంలోని మైనార్టీలకు ఇచ్చిన హామీలను ప్రణాళికా బద్ధంగా అమలుకు చర్యలు చేపడుతూ మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని 5000 మంది ఇమాములు,5000 మంది మౌజనులకు లబ్ధి చేకూరుస్తూ గత ప్రభుత్వం నిలిపివేసిన గౌరవ వేతనాలను చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేయడంపై సీఎం చంద్రబాబు కు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం అమరావతిలో ఒక ప్రకటన విడుదల చేశారు.

గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా అనగదొక్కే ప్రయత్నం చేశారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేసేందుకు అన్ని చర్యలకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇమాములకు,మౌజాన్లకు గౌరవ వేతనం చెల్లింపుకు టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు శ్రీకారం చుట్టారని, అయితే వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక పక్క చెల్లింపుల్లో జాప్యం, మరోపక్క నెలల తరబడి చెల్లింపులు నిలిపివేశారని అన్నారు.

ఎన్నికలకు ముందు తాము ఎదుర్కొంటున్న సమస్యను ఇమాములు, మౌజాన్లు చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారని అన్నారు.అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆ హామీని నెరవేర్చేందుకు రూ. 45 కోట్లు విడుదల చేసి 6 నెలలకు సంబంధించిన జీతాల చెల్లింపుకు నిధులు విడుదల చేయడం పట్ల సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. రాష్ట్రంలో రంజాన్ ఏర్పాట్లకు సంబంధించి కూడా ఉపవాస రోజుల్లో మసీదులు, దర్గాలు ఈద్గాలలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖలకు ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# సస్పెండ్ చేసిన హెడ్మాస్టర్‌పై చర్యలు నిలిపివేయాలి

- ప్రోటోకాల్ లేని తిరుపతి రెడ్డి ని జిల్లా కలెక్టర్ రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికిన అధికారులు
- కెసిఆర్ జన్మదినం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు జరుపుకుంటే నేరం అవుతుందా?
- కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్



హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రం కోసం చావును కూడా లెక్క చేయకుండా, సబ్బండ వర్గాలను ఏకం చేసి కేంద్ర పాలకులకు ప్రకంపనలు సృష్టించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పుట్టిన రోజున మిఠాయిలు పంచితే. హస్తినాపురం డివిజన్లో పనిచేస్తున్న zphs హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయడం అమానుషం. రాష్ట్రాన్ని, దేశానికి విశేష సేవలు అందించిన ఎందరో మహానుభావుల జన్మదినాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

స్కూల్ సిలబస్‌లో ఉన్న మహనీయుల చరిత్రను గుర్తుంచుకొని జన్మదినం జరపడం తెలంగాణ ప్రభుత్వం నిషేధించిందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. కాంగ్రెస్ నాయకుల జన్మదినాలు యధేచ్ఛగా అన్ని ప్రభుత్వ వ్యవస్థలలో జరుగుతున్న సంఘటనలు ప్రభుత్వానికి కనపడవా? ఎలాంటి ప్రోటోకాల్ లేని తిరుపతి రెడ్డి ని జిల్లా కలెక్టర్ రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలికిన అధికారులు.. కెసిఆర్ జన్మదినం పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు జరుపుకుంటే నేరం అవుతుందా?

ప్రజలు కేసీఆర్ కి ప్రతిపక్ష బాధ్యతలు యిస్తే సర్కార్ కెసిఆర్ పేరు ఎక్కడా అనొద్దు అని నిషేధం విధించాలని చూస్తే.. కోట్లాది ప్రజలు గొంతెత్తి జన్మదినం రోజు కెసిఆర్ లాంగ్ లివ్ అనే పదం మార్మోగుతుంటే ప్రభుత్వానికి ప్రకంపనలు ఎందుకు? ఇచ్చిన హామీలు అమలు చేసి పరిపాలన పై దృష్టి పెట్టండి. ప్రతికార పాలన వీడండి. సస్పెండ్ చేసిన హెడ్మాస్టర్ పై చర్యలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాం, గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో పోటీచేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల వైఖరి తెలపాలని కోరుతున్నాం



ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు,వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్





# కొండవీటి కోటను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం

- సినిమా షూటింగులకు కొండవీటికోట చాలా అనుకూల ప్రదేశం
- చిత్ర పరిశ్రమ ఏపీకి కూడా రావాలని కోరుతున్నాము
- పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పల్నాడు: కొండవీటికోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. కొండవీటికోట ప్రాంతం సినిమా షూటింగులకు అనువైన ప్రదేశమని అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ కొండవీటి కోటను చిలకలూరిపేట ఎమ్మెల్యే పుల్లారావు ఆధ్వర్యంలో అభివృద్ధి చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కొండవీటి కోటను అభివృద్ధి చేయడానికి నాడు చంద్రబాబు నాయుడు రూ.40 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. దీంతో కోటపైకి రోడ్డు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. రానున్న కాలంలో కొండవీటి కోటను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అవసరం అయితే పర్యాటకశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రాంత అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు.

గ్రామీణ వాతావరణ నేపథ్యంలో కొండవీటికోటపై హీరో శివాజీ నటిస్తూ, నిర్మిస్తున్న సినిమా షూటింగ్ కు మంత్రి హాజరయ్యారు. పల్నాడు ప్రాంతంలో సినిమా షూటింగ్ జరగడంపై హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కే పరిమితం అయిన సినిమా ఇండస్ట్రీని, ఏపీకి కూడా ఆహ్వానిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.

# నువ్వు శ్రీరంగనీతులు చెబుతున్నావా జగన్ రెడ్డి?

- వర్ర రవీంద్ర పెట్టిన పోస్టుల మీద నీ దగ్గర సమాధానం ఉందా?
- మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు



గొల్లపూడి: ఇటువంటి అరాచక శక్తులను భుజాన వేసుకొని సౌమ్యుడు మంచివాడు అందగాడు అంటూ లా అండ్ ఆర్డర్ బ్రేక్ అయిందని ఈరోజు నువ్వు శ్రీరంగనీతులు చెబుతున్నావా? జగన్ రెడ్డి. నిన్ను నమ్ముకున్న పోలీస్ అధికారులు అంతా కూడా ఈ రోజు బట్టలు ఊడదీసుకుని జైళ్ళ చుట్టూ తిరుగుతున్నారు నాయకులు ఊళ్ళు వదిలిపెట్టి వెళ్లారు. మంగళగిరి పార్టీ కార్యాలయంపై అరాచక శక్తులని పంపించి అద్దాలు, కార్లు పగలగొట్టి మనుషులపై దాడి చేశారు

ఒక బీసీ నాయకుడు ఇన్చార్జిగా ఉన్న గన్నవరం నియోజకవర్గంలో పార్టీ ఆఫీసు పై దాడి చేసి కారులు తగలబెట్టి ఎస్సీ ఎస్టీ బీసీలను మైనార్టీ వర్గాలపై దాడి చేశారు. సామాన్య ప్రజలపై నీ బ్లేడు బ్యాచ్ దాడులు చేస్తే లా అండ్ ఆర్డర్ బ్రేక్ అయిందని ఈరోజు నువ్వు మాట్లాడడానికి సిగ్గుందా? కృష్ణాజిల్లాలో మహానుభావులు ఎంతో మంది పుట్టిన ఈ గడ్డపై నువ్వు ఈరోజు మాట్లాడుతున్న మాటలు ఫ్యాక్షన్ రాజకీయాలు తలపిస్తున్నాయి. సజ్జల రామకృష్ణారెడ్డి, గుడివాడ గుట్కా కొడాలి నాని, వంశి, జోగి రమేష్, రఘురాం, అవినాష్, అనిమిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి వీళ్ళందరితో నువ్వు చేయించిన అకృత్యాలు అన్యాయాలు దుర్మార్గాలు కప్పిపుచ్చు కోవడానికి ఇవాళ విజయవాడ వచ్చి డ్రామాలు చేసి నాటకాలు వేస్తావా ? పార్టీ కార్యాలయాలపై దాడులు దగ్గరుండి చేయించిన అధికారులు మీ పార్టీ నాయకులు మీ ప్రజా ప్రతినిధులు ఇవ్వాళ వాళ్ళందరూ కూడా ఊసలు లెక్కపెట్టే రోజు దగ్గరలోనే ఉన్నాయి

ఎగిరెగిరి పడుతున్న కొడాలి నాని నీ బూతులు దౌర్జన్యాలు అరాచకాలకు సమాధానం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది. బాబాయ్ హత్య కేసులో అవినాష్ రెడ్డి నువ్వు చేసిన దుర్మార్గాలన్నీ బట్టబయలు అవుతాయి. వర్ర రవీందర్ రెడ్డి మాట్లాడిన మాటలకు సమాధానం చెప్పావా? కుటుంబాన్ని మహిళలను కించపరుస్తూ వర్ర రవీంద్ర పెట్టిన పోస్టుల మీద నీ దగ్గర సమాధానం ఉందా?

సీబీఐ ఈడీ కేసుల్లో నువ్వు తప్పించుకోలేవు కోర్టు మెట్లు ఎక్కాల్సిందే. ఎవరు తప్పు చేసినా చట్టం ముందు అందరూ శిక్షార్హులే.ఎవరైతే పాపాలకు పాల్పడ్డారు చంద్రబాబు నాయుడు ఇంటి వద్ద దాడులకు పాల్పడి కార్యకర్తలను గాయపరిచారో అందరూ చట్టం ముందు నిలబడి కటకటాల వెనక వెళ్లాల్సిందే. మీరు చేసిన అరాచకాలు కిడ్నాప్ దుర్మార్గాలే ఈరోజు కటకటాల వెనకు నెట్టాయి అతను నీకు గ్లామరస్ గా అందంగా కనబడుతున్నాడా ?

1.0 లో నువ్వు చేసిన అరాచకాలు బట్టబయలు చేస్తే నువ్వు జీర్ణించుకోలేకపోతున్నావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయనివ్వకుండా పత్రాలను లాక్కున్న నీకు దౌర్జన్యం గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు ఉందా? నువ్వు చేసిన దుర్మార్గాలకే కూటమీ ప్రభుత్వాన్ని 164 సీట్లతో గెలిపించారు. ఎన్నికల హామీ ప్రకారం ఇచ్చిన పనులన్నీ కూటమి ప్రభుత్వం చేస్తుంది రాష్ట్రంలో కేంద్రంలో ఉన్న డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రజలు ఇచ్చిన హామీలు వాగ్దానాలు చేసి తీరుతారు.

# ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు కుంభమేళాలు దోహదం

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రయాగ్ రాజ్: ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు కుంభమేళాలు పునాదులని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత అభిప్రాయ పడ్డారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, కోట్లాదిమంది భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. మంగళవారం ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద భర్త





సి.వెంకటేశ్వరరావు, కుమారుడు జగదీష్ తో కలిసి మంత్రి సవిత పుణ్య స్నానాలు ఆచరించారు.

ఈ సందర్భంగా గంగానదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. 'అమృత ఘడియల్లో పవిత్ర నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించడం వల్ల మోక్షం లభిస్తుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. కుంభమేళాలు భారతీయ ఆధ్యాత్మికతకు, సంస్కృతీ సంప్రదాయాలకు పునాదులు వంటివి. ముఖ్యంగా ధర్మంపై విశ్వాసం పెంపుదలకు, ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు మార్గం చూపుతాయని కోట్లాదిమంది నమ్మకం' అని ఒక ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

# రైతుల గోడు పట్టదా.. రేవంత్ రెడ్డి?

- సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి
- కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది
- తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి
- ప్రభుత్వానికి జల విధానం లేదా ?
- మహిళల ఏమీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- గందరగోళం.. కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం



హైదరాబాద్ / సూర్యాపేట: ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తలుగుతుందని శపించారు. తెలంగాణకు నీళ్లు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు.

మంగళవారం నాడు పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతుల కోసం ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు.

కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదో చెప్పాలని మంత్రి ఉత్తమ్ కు సవాలు విసిరారు. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ఎండగట్టారు.

పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని, నీళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే అప్పుడు పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కు తగులుతుందని స్పష్టం చేశారు. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదని, ప్రజల కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.

కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు. "14 నెలల్లో 30 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. ఏం చేశారో చెప్పడానికి ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలి" అని సవాలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మతకల్లోలం లేని ప్రాంతమే లేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదని చెప్పారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదని అన్నారు. రైతులను కూడా మోసం చేస్తూ రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతున్నారని విరుచుకుపడ్డారు.

### చౌడమ్మ తల్లికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత

పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌడమ్మ తల్లికి కవిత బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బోనం ఎత్తుకుని ఆలయం వద్దకు చేరుకున్న కవితకు పూజారులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం ఆశీర్వచనం అందించారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు తెలిపారు. చౌడమ్మ తల్లికి బోనం చెల్లిండం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. సమ్మక్క సారక్క జాతర తరువాత రెండో అతి పెద్దదైన లింగమంతుల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. కేసీఆర్ హయాంలో జాతరకు రూ.14 కోట్ల నిధులు కేటాయించి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ఈ ప్రభుత్వం కూడా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం అని కవిత పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 19, ఫిబ్రవరి 2025

## కుంభమేళాలో ఇప్పటికి వరకు 54.31 కోట్ల మంది స్నానాలు



ప్రయోగరాజ్: 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహాకుంభమేళాకు భక్తుల తాకిడి కొనసాగుతూనే ఉంది. దేశ నలుమూలల నుంచి తరలి వస్తుండటంతో ప్రయాగ్ రాజ్ కిటకిటలాడుతోంది. నిన్న త్రివేణీ సంగమంలో 1.35 కోట్ల మంది పుణ్యస్నానాలు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

జనవరి 13 నుంచి ఇప్పటి వరకు 54.31 కోట్ల మంది ప్రయాగ్ రాజ్ విచ్చేసినట్లు ప్రకటించారు. ఈ నెల 26తో మహాకుంభమేళా ముగియనుంది.

## కర్నూలు భూముల్లో బంగారం

- 1884లోనే బంగారు గనులు
- జొన్నగిరిలో అభిప్రాయసేకరణ ప్రారంభం

కర్నూలు: కొన్ని నెలల కిందట బంగారం గనులను గుర్తించటం జరిగింది. కర్నూలు జిల్లా జొన్నగిరి ప్రాంతంలో మొదటి ప్రైవేటు గోల్డ్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు సర్వం సిద్ధమైంది. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభించింది

వాస్తవానికి రెండు దశాబ్దాల కిందట 1994లో కర్నూలు జిల్లా గోల్డ్ నిల్వలు ఉన్నట్లుగా తొలిసారి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు గుర్తించటం జరిగింది. అయితే దీనిని ముందుకు తీసుకెళ్లటానికి ప్రైవేటు సంస్థలను ఆహ్వానించటం జరిగింది. దీని తర్వాత కేంద్రం 2005లో ఓపెన్ లైసెన్సింగ్ విధానంతో మైనింగ్ లీజు ప్రక్రియను సరళీకరించింది. విదేశీ పెట్టుబడులతో సహా ప్రైవేట్ డెవలపర్ల కోసం మరోసారి అన్వేషణ మొదలైంది. ప్రస్తుతం దాదాపు 1500 ఎకరాల విస్తీర్ణంలో పసిడి మైనింగ్ కోసం అనుమతులు లభించాయి.

జియో ఫిజిసిస్ట్ డాక్టర్ మొదలి హనుమ ప్రసాద్ నేతృత్వంలోని బెంగళూరుకు చెందిన జియోమైసోర్ సర్వీసెస్ లిమిటెడ్ 2013లో జొన్నగిరి మండలంలో బంగారం అన్వేషణ కోసం ట్రయల్స్ ప్రారంభించడానికి ప్రాథమిక లైసెన్స్‌ను పొందింది. పైలట్ ప్రాజెక్ట్ కోసం కూడా అన్ని అనుమతులు పొందడానికి సంస్థకు ఒక దశాబ్దం పట్టింది.

ఇంత ఆలస్యం తర్వాత 2021లో బంగారు మైనింగ్ ట్రయల్స్‌ను ప్రారంభించింది. డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ జియోమైసోర్‌లో దాదాపు 40 శాతం వాటాను కొనుగోలు చేసి అన్వేషణ ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో దాదాపు 30 వేల బోర్ వెల్లతో ట్రయల్స్ నిర్వహించటం జరిగింది.

ఇంత సుదీర్ఘ ప్రక్రియ తర్వాత కంపెనీ డిసెంబర్ 2024లో తమ వాణిజ్య కార్యకలాపాలను ఇక్కడ ప్రారంభించాలని మొదట లక్ష్యంగా పెట్టుకోవటం జరిగింది. అయితే ల్యాబ్ నివేదికల పెండింగ్ కారణంగా ఇది ఇంకాస్త జాప్యానికి దారితీసింది.



జోన్నగిరిలో దాదాపు రూ.320 కోట్లు పెట్టుబడి పెట్టడం ద్వారా సంస్థ పెద్ద ఎత్తున ప్రాసెసింగ్ యంత్రాలను ఏర్పాటు చేసిందని కూడా వెల్లడైంది.

ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ పూర్తైన తర్వాత ఓపెన్ కాస్ట్ మైనింగ్ ద్వారా వాస్తవ అన్వేషణకు వెళ్లాలని కంపెనీ నిర్ణయించింది. జొన్నగిరిలో దాదాపు 25 ఏళ్ల పాటు మైనింగ్ ప్రక్రియను కొనసాగించాలని ఇప్పటికే కంపెనీ ప్లాన్ చేసుకుంది. అయితే ఈ చర్యల వల్ల ఏపీలో పసిడి ధరలు తగ్గే అవకాశం లేదని తెలుస్తోంది.

## మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం..



- ఈఎస్ఐ ఆసుపత్రిలో అధికారులు నిర్లక్ష్యంపై కఠిన చర్యలు..
- రాజమండ్రి ఈ ఎస్ ఐ హాస్పిటల్ లో 9మంది సస్పెన్షన్
- ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్

విజయవాడ: కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఈఎస్ఐ ఆసుపత్రిలో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ తక్షణమే చర్యలు తీసుకున్నారు. విధులను సక్రమంగా నిర్వహించని కారణంగా ఐదుగురు వైద్యులు, నలుగురు కార్యాలయ సిబ్బందిని సస్పెండ్ చేశారు.

సోమవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీలో, కొందరు వైద్యులు మరియు సిబ్బంది హాజరు నమోదు చేసుకుని తమ కర్తవ్యాలను నిర్వర్తించకుండా ఆసుపత్రి నుంచి వెళ్లిపోతున్నట్లు గుర్తించారు. మంత్రి హాజరు నమోదు పుస్తకాలను పరిశీలించగా, కొందరు హాజరు నమోదు చేయకపోవడం, కొందరు హాజరు నమోదు చేసి వెంటనే వెళ్లిపోవడం, మరికొందరు సమస్యలకు సరైన సమాధానం ఇవ్వకపోవడం వెల్లడైంది. ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్ గా తీసుకున్న గౌరవనీయ మంత్రి, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్‌ను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫలితంగా, బాధ్యతారహితంగా వ్యవహరించిన సిబ్బంది పై సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఈఎస్ఐ బీమా చందాదారులు మరియు వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నాము . రోగుల సంరక్షణలో ఏదైనా నిర్లక్ష్యం లేదా క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించమ్.ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది మరియు నివేదిక ఆధారంగా మరిన్ని చర్యలు తీసుకోబడతాయి.

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్, అన్ని వైద్య సిబ్బంది మరియు ఆసుపత్రి సిబ్బందిని తమ విధులను నిబద్ధతతో మరియు సతప్రవర్తన తో నిర్వహించాలని, ఈఎస్ఐ పథకం కింద లబ్ధిదారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

## ఎవరినీ వదల..బట్టలూడదీసి నిలబెడతా

- సప్త సముద్రాల అవతల ఉన్నా వదలను
- తన సామాజిక వర్గంలో మరొకరు ఎదగడం చంద్రబాబు జీర్ణించుకోలేడు తనకంటే గ్లామర్‌గా ఉన్నారని కొడాలి నాని, వంశీ అంటే అందుకే గిట్టదు
- శాంతి భద్రతలు దిగజారాయి
- విజయవాడ జిల్లా జైలులో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్



విజయవాడ: రాష్ట్రంలో కూటమి పాలనలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారాయని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. 'వంశీ అరెస్టు రాష్ట్రంలో పరిస్థితులకు అద్దం పడుతోంది. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని గన్నవరం టీడీపీ ఆఫీసులో పనిచేస్తున్న సత్యవర్ధన్ చెప్పారు.

కానీ పోలీసులు పెట్టిన కేసు ఏంటి? వంశీని రెచ్చగొట్టేలా పట్టాభి నీచంగా మాట్లాడారు. పట్టాభిని చంద్రబాబు కావాలనే గన్నవరం పంపి, వంశీని తిట్టించారు' అని వంశీని పరామర్శించాక ఆరోపించారు.గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో వైసీపీ అధ్యక్షుడు జగన్ విజయవాడ జైల్లో ములాఖత్ అయ్యారు. గత వారం వంశీని విజయవాడ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేయగా న్యాయస్థానం 14రోజుల రిమాండ్ విధించింది. టీడీపీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్‌ను కిడ్నాప్ చేసి బలవంతంగా ఫిర్యాదు ఉపసంహరించుకున్నారనే అభియోగాలపై వంశీని అరెస్ట్ చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై సార్వత్రిక ఎన్నికలకు ముందు వంశీ దాడి చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో టీడీపీ కార్యాలయం దగ్ధం అయ్యింది. ఈ దాడిపై ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ అనే కంప్యూటర్ ఆపరేటర్‌ను వంశీ కిడ్నాప్ చేసి బెదిరించి బలవంతంగా కేసు ఉపసంహరించుకునేలా చేశారనే ఆరోపణలు ఉన్నాయి.

విజయవాడలో కిడ్నాప్ చేసి హైదరాబాద్, విశాఖపట్నంలో సత్యవర్ధన్‌ను బంధించి బలవంతంగా కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయించినట్టు పోలీసులు గుర్తించారు ఈ కేసులో వంశీని గత వారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు.

వంశీతో పాటు అతని అనుచరులను కూడా ఈ కేసులో నిందితులుగా గుర్తించారు. వారిపై పలు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. ఈ కేసులో రిమాండ్‌లో ఉన్న వంశీని వైసీపీ అధ్యక్షుడు జైల్లో పరామర్శించారు. జగన్ రాక సందర్భంగా కోర్టు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జగన్‌తో పాటు వంశీ భార్యను ములాఖత్‌కు అనుమతించారు.

### రాష్ట్రంలో క్షీణించిన శాంత భద్రతలు: జగన్

వంశీని అరెస్ట్ చేసిన తీరు, అతని మీద పెట్టిన ఫాల్స్ కేసు రాష్ట్రంలో దిగజారిపోయిన లా అండ్ ఆర్డర్‌కు అద్దం పడుతోందని వైసీపీ అధ్యక్షుడు జగన్ విమర్శించారు. వంశీని అరెస్ట్ చేసిన తీరు గమనిస్తే అతి దారుణమైన లా అండ్ ఆర్డర్ బ్రేక్ డౌన్ కనిపిస్తోందన్నారు. ఈ కేసులో గన్నవరం పార్టీ కార్యాలయంపై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్ ఎప్పుడూ వంశీ పేరు చెప్పలేదన్నారు. 2023 ఫిబ్రవరిలో మంగళగిరి టీడీపీ కార్యాలయంలో టీడీపీ నాయకుడు పట్టాభితో వంశీని తిట్టించారని, ఫిబ్రవరి 19, 2023న పట్టాభి వంశీని "వాడు ఒక పిల్ల సైకో, నియోజక వర్గంలో నుంచి విసిరేస్తా" అని వంశీని రెచ్చగొట్టింది పట్టాభి అని జగన్ ఆరోపించారు.

ఫిబ్రవరి 20న చంద్రబాబు.. పట్టాభిని నేరుగా గన్నవరం పంపి, అక్కడ ప్రెస్ మీట్ పెట్టి తిట్టించారని, గన్నవరం చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పోగేసిన మనుషులతో గుంపుగా వైసీపీ కార్యాలయంపై దాడి చేసేందుకు పట్టాభి బయల్దేరాడని, ఈ ఘటనలో ఫిబ్రవరి 20న వైసీపీ కార్యాలయానికి వెళ్లి, శీనయ్య అనే దళిత సర్పంచిపై దాడి చేశారని, ఈ దాడి జరుగుతున్న క్రమంలో ఉద్రిక్తతల మధ్య పోలీసులు నిలువరించడానికి విశ్వ ప్రయత్నాలు చేశారని, ఆ క్రమంలో సీఐ కనకరావు తల పగులగొట్టారని జగన్ ఆరోపించారు.

ఉద్రిక్తతల మధ్య ప్రతిచర్యగా వైసీపీ శ్రేణులు టీడీపీ కార్యాలయం వైపు వెళ్లారని, రెండు వైపులా కేసులు నమోదు చేశారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రెండు వర్గాల మీద తాము కేసులు నమోదు చేశామని జగన్ చెప్పారు. గన్నవరం ఘటనలో అప్పటి పోలీసులు సుమోటోగా టీడీపీ, వైసీపీ వారి మీద కేసులు నమోదు చేశారని, ఈ క్రమంలో టీడీపీ వారు ఇచ్చిన మూడు ఫిర్యాదులు కూడా నమోదు చేశారని జగన్ చెప్పారు. పోలీసులు పెట్టిన కేసుల్లో వంశీ పేరు ఎక్కడా లేదని, ఆ ఘటనలో వంశీ ప్రత్యక్షంగా లేడని, ఘటనా స్థలంలో వంశీ పేరును ఎవరు చెప్పలేదన్నారు. ఫిబ్రవరి 22వ తేదీన గన్నవరం టీడీపీ కార్యాలయంలో పనిచేస్తున్న సత్యవర్ధన్‌ను మంగళగిరిలో టీడీపీ ఆఫీసుకు పిలిపించి తెల్ల కాగితంపై సంతకంపై సంతకాలు తీసుకుని ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని, ఆ కేసులో కూడా వంశీ పేరు లేదన్నారు.

2023 ఫిబ్రవరి 23న పోలీసులు సత్యవర్ధన్‌తో 161 స్టేట్‌మెంట్ తీసుకున్నారని, అందులో వంశీ పేరు ఎక్కడ లేదని , వంశీ గురించి సత్యవర్ధన్ ఎక్కడా చెప్పలేదన్నారు. వంశీ ఘటనా స్థలంలో లేకపోయినా వంశీని 71వ నిందతుడిగా కేసులో చేర్చారని, ఈ క్రమంలో వంశీ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించడంతో చంద్రబాబు కుట్రలు పన్ని కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 94మందిపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు.

### సప్త సముద్రాల అవతల ఉన్నా వదలను

పోలీసులు టీడీపీ నాయకులకు సెల్యూట్ కొడుతూ, అన్యాయాలు చేస్తే ఎల్లకాలం టీడీపీ అధికారంలో ఉండదని గుర్తుంచుకోవాలని, రేపు వైసీపీ అధికారంలోకి వచ్చినపుడు, అన్యాయం చేసిన నాయకుల్ని, అధికారులని బట్టలూడదీసి నిలబెడుతానని జగన్ వార్నింగ్ ఇచ్చారు.

వంశీని అరెస్ట్ చేసే సమయంలో సీఐ తాను ఏడాది రిటైర్ అయిపోతానని చెప్పాడని, సప్త సముద్రల అవతల ఉన్నావారిని బట్టలు ఊడదీసి నిలబెడతానని జగన్ హెచ్చరించారు. అన్యాయంలో భాగస్వాములు కావొద్దని, పోలీసులు వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ఎవరు ఎవరిని బెదిరిస్తున్నారని, పారిశ్రామిక వేత్తల్ని వదలడం లేదని, వీళ్లే బెదిరించి అవతల వారి మీద కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

చంద్రబాబుకు వంశీని చూస్తే, తన సామాజిక వర్గం నుంచి ఒకరు ఎదుగుతున్నాడని, తన సామాజిక వర్గంలో మరొకరు ఎదగడం చంద్రబాబు జీర్ణించుకోలేదని, తనకంటే గ్లామర్‌గా ఉన్నారని, కొడాలి నాని, వంశీ అంటే అందుకే గిట్టదని, దేవినేని అవినాష్ కూడా ఎప్పుడో టార్గెట్ అవుతారని జగన్ చెప్పారు. ఏపీలో మాఫియా రాజ్యం నడుస్తోందన్నారు.



## మత్స్య ఎగుమతుల్లో ఏపీ టాప్

మత్స్య ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రం నుంచి 2019–24 మధ్య 15.74 లక్షల టన్నుల మత్స్య సంపదను ఎగుమతి చేశారు. దీనిద్వారా రూ.90,633 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ మేరకు ఇటీవల లోక్సభలో కేంద్ర మత్స్య, పశుసంవర్థక శాఖ మంత్రి రాజీవ్‌ంజన్ సింగ్ ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ 2019–24మధ్య ఏపీలో మత్స్య ఉత్పత్తులు, ఎగుమతులు రికార్డు స్థాయిలో పెరిగాయని చెప్పారు.

## కొత్త సెక్యూరిటీ ఫీచర్ తీసుకువచ్చిన ఫోన్ పే

డిజిటల్ చెల్లింపుల సంస్థ ఫోన్పే సరికొత్త ఫీచర్ను అందుబాటు లోకి తెచ్చింది. క్రెడిట్, డెబిట్ కార్డుల కోసం డివైజ్ టోకనైజేషన్ సొల్యూషన్ను ప్రారంభించింది. దీని ద్వారా




బిల్లు చెల్లింపులు, రీఛార్జు, ప్రయాణ టికెట్ల బుకింగ్, బీమా కొనుగోలు, పిన్ కోడ్ ఆధారిత చెల్లింపులు సులభంగా చేసుకోవచ్చు. ఇకపై ప్రతి లావాదేవీకి తమ కార్డు వివరాలను మర్చంట్ వేదికలపై భద్రపరచాల్సిన అవసరం ఉండదని తెలిపింది.

## పర్యాటక శాఖ ఆస్తులను కాపాడేందుకు కృషి

- ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఆదేశాల మేరకు ముందుకు కదిలిన ఏపీటీడీసీ యంత్రాంగం

కొండపల్లి: ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమ ప్రాంతంతో పాటు, కొండపల్లి జర్నలిస్టు కాలనీ సమీపంలో ఉన్న ఏపీ టూరిజం స్థలాన్ని గత శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. చైర్మన్ సందర్శన సమయంలో, ముళ్ల పొదలతో నిండి ఉన్న ప్రాంతాన్ని



గమనించి, వెంటనే శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన యంత్రాంగం తక్షణమే చర్యలు చేపట్టి, చెత్త చెదారం మరియు ముళ్ల కొంపలను తొలగించి, ప్రాంతాన్ని పరిశుభ్రంగా మార్చారు.

ఈ ప్రాంతంలో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని చైర్మన్ సూచించారు. పర్యాటకుల సౌకర్యార్థం బెంచీలు, పార్కింగ్ స్థలం, మరుగుదొడ్లు మరియు తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే, ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు లాండ్‌స్కేపింగ్ పనులు చేపట్టాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, టూరిజం శాఖ సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. త్వరలోనే ఈ ప్రాంతం పర్యాటకులకు ఆకర్షణీయ కేంద్రంగా మారనుందని చైర్మన్ తెలిపారు.

కృష్ణా జిల్లాలోని ఇబ్రహీంపట్నం ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడంతో స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్ పర్యటన విజయవంతం చేయండి: అంబటి



గుంటూరు: మిర్చి రైతుల మద్దతు ధర గురించి రైతులను కలవడానికి గుంటూరు మిర్చి యార్డుకు వస్తున్న వైయస్ జగన్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా అంబటి రాంబాబు పార్టీ శ్రేణులను కోరారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లాలోని నియోజకవర్గ ఇన్ఛార్జిలు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల నాయకులతో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉ. 10.30 గంటలకు పర్యటనకు జిల్లా ప్రజలు మద్దతుగా రావాలని కోరారు.

## పెట్టుబడుల వేటలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్




- ఢిల్లీలో జరుగనున్న సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్-2025లో పాల్గొననున్న మంత్రి దుర్గేష్
- రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ఉన్న వనరులు, అవకాశాలు వివరించి పెట్టుబడులు ఆహ్వానించునున్న మంత్రి దుర్గేష్

న్యూఢిల్లీ:రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ న్యూఢిల్లీ పర్యటనకు వెళ్లారు. బుధవారం ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగే సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ అండ్ టూరిజం ఎగ్జిబిషన్-2025 ప్రారంభోత్సవంలో మంత్రి దుర్గేష్ పాల్గొననున్నారు. రాష్ట్ర పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ఎస్ఎటీటీఈ-2025 లో మంత్రి దుర్గేష్ వివరించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆహ్వానించనున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ వేదికగా 28 రాష్ట్రాలు, 50 దేశాల నుంచి వచ్చే ప్రతినిధుల సమక్షంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర పర్యాటక రంగానికి కల్పించిన పరిశ్రమ హోదా, నూతన టూరిజం పాలసీ, రాష్ట్రంలో పర్యాటక రంగానికి అనుకూలమైన పరిస్థితులు, అవకాశాలు తదితర వివరాలను వివరించనున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 19, ఫిబ్రవరి 2025



## ఏపీలోని యూనివర్సిటీలకు కొత్త వైస్ ఛాన్సలర్స్

**విజయవాడ, మహానాడు:** ఏపీలోని వివిధ వర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను నియమిస్తూ మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. వీరంతా మూడేళ్లపాటు ఆయా వర్సిటీలకు వీసీగా కొనసాగనున్నారు.

**వర్సిటీలు - నూతన వీసీలు**

రాయలసీమ వర్సిటీ – వెంకట బసవరావు
అనంతపురం జేఎన్టీయూ – హెచ్.సుదర్శనరావు
తిరుమల పద్మావతి మహిళా వర్సిటీ – వి.ఉమ
మచిలీపట్నం కృష్ణా వర్సిటీ – కె.రాంజీ
రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ వర్సిటీ – ప్రసన్న శ్రీ
నెల్లూరు విక్రమ సింహపురి వర్సిటీ – అల్లం శ్రీనివాసరావు




కడప యోగి వేమన వర్సిటీ – ఫణితి ప్రకాష్ బాబు
కాకినాడ జెఎన్టీయూ – సీఎస్ఆర్కే ప్రసాద్
విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ – జీపీ రాజశేఖర్



## నేటి నుంచి శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**నంద్యాల, మహానాడు:** ఏపీలోని శ్రీశైల మహా క్షేత్రంలో ఈ నెల 19వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. 22 వ తేదీ టీటీడీ నుంచి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. 23వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి, అమ్మవార్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

## ఆలపాటి రాజాకు ఓటు వేసి గెలిపించండి

◆ జీవీ ఆంజనేయులు అభ్యర్థన

**వినుకొండ, మహానాడు:** కృష్ణ–గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులందరూ తమ అమూల్యమైన ఓటును వేసి వేయించి గెలిపించాలని



ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యుడు జీవి ఆంజనేయులు కోరారు. మంగళవారం ఉదయం వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల, నరసరావుపేట రోడ్డులోని సాయిబాబా గుడి వాకింగ్ ట్రాక్ వద్ద జీవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, నిరుద్యోగులను కలిసి అలపాటి రాజేంద్రప్రసాద్ ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే నరసరావుపేట రోడ్ లోని 'టీ' స్టాల్స్ వద్ద ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, జనార్దన్, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, బీజేపీ నాయకులు లెనిన్ తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

◆ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మహానాడు:** ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల్లో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు పాత్ర కీలకమని, సమాజ హితం కోసం పాటుపడే ఎన్డీయే కూటమి ప్రభుత్వం బలపరచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు కోసం ప్రైవేట్ ఉపాధ్యాయులు తమ మద్దతు ఇవ్వాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం గుంటూరు చంద్రమౌళి నగర్ 3వ లైన్ లోని భాష్యం స్కూల్ లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర



ప్రసాద్, మౌలానా ముస్తాక్ అహమ్మద్, మన్నవ మోహన కృష్ణ,భాష్యం రామకృష్ణ, కోవెలమూడి రవీంద్ర, సింహాద్రి కనకాచారిలు ఉపాధ్యాయులతో సమావేశమయ్యి, ఓట్లు అభ్యర్థించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రజల్ని చైతన్య వంతుల్ని చేసే సత్తా ఉపాధ్యాయులకే ఉంది కనుక గత సార్వత్రిక ఎన్నికల్లో నాకు 50వేలకు పైగా మెజారిటీ ఇచ్చారో, అదే విధంగా అంతటి ఘన విజయాన్ని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఇవ్వాలని కోరుతున్నాను అని అన్నారు. అనంతరం 25వ డివిజన్ సుబ్బారెడ్డి నగర్ లో పోలేరమ్మ తల్లి దేవస్థానంలో జరిగిన చండి హోమం కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యి, అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే గళ్ళ మాధవికి ఘన స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## తల ముక్కలు అవుతుందనే శాపం ఉందా జగన్?

**అమరావతి, మహానాడు:** నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం మీకేమైనా ఉందా జగన్ రెడ్డి గారు? పచ్చి అబద్ధాలను కాన్ఫిడెంట్ గా చెప్పడంలో మీరు పీహెచ్డీ చేసినట్టు ఉన్నారు. మీరు ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారు అనే భ్రమలోంచి ఇకనైనా బయటకు రండి. 100 మందికి పైగా వైసీపీ రౌడీలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి చేయడం కోట్లాది ప్రజలు కళ్లారా చూశారు. కక్ష సాధింపు, కుట్రలు, కుతంత్రాలు మీ బ్రాండ్ జగన్ రెడ్డి గారు. అధికారం ఉన్నప్పుడు యథేచ్ఛగా చట్టాలను తుంగలో తొక్కి...



ఇప్పుడు ప్రజాస్వామ్యం, పద్ధతులు అంటూ మీరు లెక్చర్ ఇవ్వడం వింతగా ఉందని మంగళవారం ఒక ప్రకటనలో విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

## కేసీఆర్ పుట్టినరోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా?

◆ సరూర్ నగర్ పాఠశాల హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేస్తారా?
◆ ఎక్స్‌లో రేవంత్ సర్కారుపై ట్వీట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

**హైదరాబాద్:** వార్డు మెంబర్ కూడా కాని రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి కలెక్టర్ సలాం కొట్టొచ్చు. పోలీసులు ఎస్కార్ట్ ఇవ్వొచ్చు. ఆయన కళ్యాణలక్ష్మి చెక్కులు పంచొచ్చు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయొచ్చు. ఆయనకు పాఠశాల విద్యార్థులను నడిఎండలో నిలబెట్టి పూలుచల్లి స్వాగతం పలకొచ్చు.

వారితో ఆయనకు అధికార యంత్రాంగం దగ్గరుండి సెల్యూట్ కొట్టించవచ్చు. ఏ అర్హత లేకున్నా అధికారిక వేదికపై కలెక్టర్ ను వెనక్కు నెట్టి వేదికను పంచుకోవచ్చు. పొంగులేటి పుట్టినరోజున విద్యార్థులను ఎండలో నిలబెట్టి శుభాకాంక్షలు తెలియజేయవచ్చు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణికి ఎస్కార్ట్ సదుపాయం కల్పించవచ్చు.

కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, 14 ఏండ్ల అహింసాయుత పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, అస్థిత్వాన్ని చాటిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజున విద్యార్థులకు మిఠాయిలు పంచితే తప్పా ? కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు చేస్తే సరూర్ నగర్ పాఠశాల హెడ్ మాస్టర్



ను సస్పెండ్ చేస్తారా? వారి పుట్టిన రోజున హైదరాబాద్ ఫ్లెక్సీలు కడితే చించేస్తారా ? ఐఏఎస్, ఐపీఎస్ లంటే గౌరవం లేదు. సహచర మంత్రుల మీద నమ్మకం లేదు. అత్యున్నత పదవిలో ఉండి ఇంత అభద్రతా భావమా? సిగ్గు సిగ్గు..

## 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి

◆ నారా లోకేష్ రెడ్ బుక్‌పై కొడాలి నాని

(వాసు)

ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, అందులో భాగంగా తమ పార్టీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని వైసీపీ నేతలు ఆరోపిస్తుంటారు. అయితే విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ చెప్పే రెడ్ బుక్ గురించి మాజీ మంత్రి కొడాలి నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను రెడ్ బుక్ చూడలేదు అని, అందులో తన పేరు ఉందో లేదో తెలియదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



మీడియాతో మాట్లాడుతూ.. గతంలో తమ ప్రభుత్వం కాబట్టి యాక్టివ్ గా మాట్లాడాం, ఇప్పుడు మా ఉద్యోగాలు పోయాయి (ఎమ్మెల్యేలుగా ఓడిపోయాం) ఇంకేం మాట్లాడతాం?. ఈ అరెస్టులు ఇవన్నీ చాలా చిన్న విషయాలన్న కొడాలి నాని, తమ మీద 3 కాకపోతే 30 కేసులు పెట్టుకోండి అంటూ కూటమి ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

వైసీపీ ఐదేళ్ల పాలలో తప్పు చేసిన వారి పేర్లను తన రెడ్ బుక్ లో నోట్ చేసుకుంటున్నానని గతంలో నారా లోకేష్ పలుమార్లు అన్నారు. అయితే అప్పుడు అధికారంలో ఉన్న వైసీపీ నేతలు లోకేష్ మాటల్ని అంతగా పట్టించుకోలేదు.

కూటమి అధికారంలోకి వచ్చాక పరిస్థితులు మారిపోయాయి. వైసీపీ హయాంలో జరిగిన దారుణాలు, అక్రమ కేసులపై ఫోకస్ చేస్తున్నాం. వారి అవినీతిని బయటకు తీస్తామని నారా లోకేష్ సహా టీడీపీ అన్నారు. ఈ క్రమంలో ఇటీవల గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టయ్యారు. నెక్ట్స్ అరెస్ట్ అయ్యేది కొడాలి నానినే అని, రెడ్ బుక్ లో ఆయన పేరు ఉందని టీడీపీ నేతలు వైరల్ చేశారు. త్వరలోనే నారా లోకేష్ రెడ్ బుక్ లో కొడాలి నాని పేరు తీస్తారని, మాజీ మంత్రి అరెస్ట్ తప్పదని కూటమి నేతలు చేసిన కామెంట్లపై తాజాగా ఆయన స్పందించారు.

## ముస్లింల అభివృద్ధిని పట్టించుకోని జగన్!

◆ ఇమామ్, మౌజమ్ లకు ఆరు నెలల బకాయిలు రూ.45 కోట్లు ఒకేసారి విడుదల
◆ వైసీపీ పెట్టిన బకాయిలు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం
◆ 2024-25 ఆర్థిక బడ్జెట్ లో ముస్లిం మైనార్టీలకు రూ.4,376 కోట్లు కేటాయింపు
◆ గత ఐదేళ్ల వైసీపీ హయాంలో మైనార్టీలకు రక్షణ లేదు
◆ పాదయాత్రలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని జగన్ రెడ్డి అమలు చేయలేదు
◆ చంద్రబాబు హయాంలో అమలు చేసిన పథకాలు జగన్ రద్దు చేశారు
◆ ముస్లిం మైనార్టీలకు అండగా చంద్రబాబు ప్రభుత్వం ఉంది
◆ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షరీఫ్




**అమరావతి, మహానాడు:** ముస్లిం మైనార్టీలకు తెలుగు దేశం పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా అండగా నిలుస్తూ వస్తుంది. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు ఇమామ్ మౌజమ్ లకు గౌరవ వేతనం ఆరు నెలల బకాయిలు విడుదల చేసిన సందర్భంగా ముస్లిం మైనార్టీల తరఫున సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ముస్లిం మైనార్టీలు అనేక ఇబ్బందులు పడ్డారు. ఇమామ్, మౌజమ్ లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం కూడా నిలుపుదల చేశారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షరీష్ ఆరోపించారు. ఆరు నెలల బకాయిలు రూ.45 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మొత్తం నిధులను ఏప్రిల్ నెల నుంచి ఇమామ్ మౌజమ్ లకు అందుతాయి.

ఎన్నికల ముందు ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారని... చెప్పిన విధంగానే అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీలకు అధిక నిధులు బడ్జెట్ లో కేటాయించి న్యాయం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే స్వభావం చంద్రబాబుది అయితే... ఇచ్చిన మాట మరిచిపోయి ద్రోహం చేయడం జగన్ రెడ్డి స్వభావం. జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు మైనార్టీలను దోకా చేశారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయకపోగా 2014–2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన అనేక పథకాలను రద్దు చేసి ముస్లిం మైనార్టీలకు తీరని ద్రోహం చేశారు. ఇమామ్ మౌజమ్ లకు ఇప్పటికే ప్రభుత్వం రూ.90 కోట్ల నిధులు విడుదల చేసింది. ఇమామ్లకు రూ.10 వేలు, మౌజామ్లకు రూ.5 వేల చొప్పున నెలకు గౌరవ వేతనం లభిస్తుంది.

## మీ జ్ఞాపకాలు మా మనసుల్లో పదిలమే...

◆ మంత్రి నారా లోకేష్

**అమరావతి, మహానాడు:** మీరు మా నుంచి దూరం అయినా మీ జ్ఞాపకాలు మా మనసుల్లో పదిలంగానే ఉన్నాయి. మీరు మా మీద చూపించిన ప్రేమ, అనురాగాలు శాశ్వతంగా నిలిచి ఉంటాయి. భౌతికంగా మా మధ్య లేకపోయినా మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. మా బావ నందమూరి తారకరత్న ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను అని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.










## రూ. 8 లక్షలు పోగొట్టుకున్నా... సైబర్ క్రైంపై ఫిర్యాదు ఇచ్చినా తీసుకోని పోలీసులు!

◆ గుంటూరులో బద్వేల్ వైసీపీ నేత హల్ చల్
◆ జైలుకు వెళ్లి వచ్చి దాడికి యత్నం
◆ కాపాడాలంటూ బాధితుడు గ్రీవెన్స్ లో ఫిర్యాదు
◆ అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పీతల సుజాత

**మంగళగిరి, మహానాడు:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అర్జీల స్వీకరణ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి పీతల సుజాతలు అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. వైసీపీకి చెందిన బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ యర్రగొల్ల గోపాల స్వామి గుంటూరులో ఉంటున్న తమపై దాడికి యత్నిస్తున్నారని మురా రాజన్న ఆందోళన వ్యక్తం చేశారు. తాను వాస్తవానికి బద్వేల్ మండలం ఎల్లుగారిపల్లె గ్రామానికి చెందిన వాడనని.. అక్కడ నుండి వచ్చి గుంటూరులో ఉంటున్నట్టు తెలిపారు. ఓ భూ కేసులో గోపాల స్వామి జైలుకు వెళ్ళాడని, అయితే, దానికి కారణం తానేనని కక్ష పెంచుకుని తమపై దాడి చేసేందుకు రెక్కి నిర్వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకొని తమకు ఇబ్బంది లేకుండా చూడాలని మురా రాజన్న గ్రీవెన్స్ లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. అర్జీల స్వీకరణ అనంతరం రెవెన్యూ శాఖా మంత్రి అనగాని మాట్లాడుతూ.. వస్తున్న అర్జీల్లో ఎక్కువ భాగం కుటుంబ సభ్యుల మధ్య తగాదాలే ఉన్నాయని.. కోర్టుల్లో తేల్చుకోవాల్సిన అర్జీలు ఉన్నాయని చెప్పారు. వాటి కోసం గ్రీవెన్స్ లో ప్రత్యేకంగా లాయర్



ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

- పల్నాడు జిల్లా, దుర్గి మండలానికి చెందిన షేక్ షైనా విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమిని తమకు తెలియకుండా నరసరావు పేటలో దార్ల వీరభద్రాచారి, అన్నపురెడ్డి వెంకటరెడ్డి తదితరులు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని ఆమె గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.
- అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలానికి చెందిన ఎం. శ్రీనివాస రాజు విజ్ఞప్తి చేస్తూ.. తన భూమిని రౌడీ షీటర్ లాక్కుని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని.. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ పై విచారించి తనకు న్యాయం చేయాలని కోరాడు.
- శ్రీ సత్యసాయి జిల్లా గంటాపురం గ్రామానికి చెందిన ఎం. వెంకటేష్ విజ్ఞప్తి చేస్తూ.. తనను మోసగించి సంతకం చేయించుకుని చిట్రా శివయ్య అనే వ్యక్తి తన భూమిని కొట్టేశాడని.. అతని నుండి తనకు రావాల్సిన భూమిని ఇప్పించవలసిందిగా అభ్యర్థించాడు.
- కడప జిల్లా, కడపకు చెందిన పెంచలయ్య విజ్ఞప్తి చేస్తూ.. తాను సైబర్ క్రైమ్ వలన రూ. 8,00,000 లక్షలు పోగొట్టుకున్నానని.. దానిపై ఫిర్యాదు చేస్తే పోలీసులు తీసుకోవడం లేదని.. దయ చేసి కేసు తీసుకొని సైబర్ మోసగాళ్లపై చర్యలు తీసుకునేలా చూడాలని గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.
- తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం కరకంబాడి గ్రామానికి చెందిన కె. ధనుంజయరావు విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలో తాం ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలు మంజూరు అయినా.. అడంగల్ లో ఇనామి భూమిగా ఉందని.. దయ చేసి ఇనామ్ భూమి నుండి రైతువారి పట్టా భూమిగా వెబ్ పోర్టల్ లో మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.
- ఏలూరు జిల్లా, ఏలూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఫణీకుమార్ విజ్ఞప్తి చేస్తూ.. తాను సివిల్ ఇంజనీరింగ్ చదువుకున్నానని పాత గవర్నమెంట్ రెండేళ్ళ ఫీజు రీ యింబర్స్‌మెంట్ ఇచ్చి మిగిలిన రెండేళ్లు ఇవ్వకపోవడంతో సర్టిఫికేట్లు కాలేజీలో ఉండిపోయాయని దయ చేసి పెండింగ్ ఫీజు చెల్లించి సర్టిఫికేట్లు ఇచ్చేలా చూడాలని గ్రీవెన్స్ అర్జీ ఇచ్చి నేతలను అభ్యర్థించాడు.
- తమ ఆధీనంలో ఉండి అనుభవంలో ఉన్న పొలాన్ని చిలమత్తూరు రిజిస్ట్రర్ కార్యాలయంలో సంబంధం లేని.. ఎటువంటి దస్తావేజులు లేని వ్యక్తులకు అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని.. దీనిపై విచారించి అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని ఎన్. శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

07

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 19, ఫిబ్రవరి 2025 ||



ఎర్రవల్లి వ్యవసాయా క్షేత్రంలో తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీలు సురేష్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ప్రశాంత్, మాజీ ఎంపీ సంతోష్ కుమార్,టీపీజెఎ రాష్ట్ర అధ్యక్షులు జి. భాస్కర్, పలువురు ప్రజాప్రతినిధులు. ఈ సందర్భంగా ఫోటో జర్నలిస్ట్ యూనియన్ ను అభినందించిన కెసిఆర్.

## తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది సస్పెన్షన్!

**యర్రగొండపాలెం, మహానాడు:** ఇక్కడి ఆర్ అండ్ బి కి చెందిన స్థలానికి సంబంధించి ప్రవేట్ వ్యక్తికి ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తహశీల్దార్ బాల కిషోర్ సస్పెండ్ కు గురయ్యారు. ఈ వ్యవహారం లో భాగస్వాములైన వీర్వో యల్లయ్య, సర్వేయర్ దులిప్ లపై కూడా వేటుపడింది. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి తహశీల్దార్ నలగాటి మల్లికార్జున తెలిపారు.

## వైద్యులపై నిఘా!

- విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు
- ప్రభుత్వాస్పత్రుల్లో సేవలు మరింతగా మెరుగుపడాలి
- దారితప్పిన కేజీహెచ్ డాక్టర్ పై విచారణ
- ఉన్నతాధికారులకు ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశం

**అమరావతి, మహానాడు:** ప్రభుత్వాస్పత్రుల్లో సేవల్ని మెరుగుపర్చే చర్యల్లో భాగంగా వైద్యులపై నిఘా పెట్టాలని, విధి నిర్వహణలో క్రమశిక్షణా రాహిత్యం, అక్రమాలకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ



మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం ఉన్నతాధికారులను ఆదేశించారు. 2019-24 కాలంలో అప్పటి ప్రభుత్వ అలసత్వం వల్ల ప్రభుత్వ వైద్యుల్లో నెలకొన్న నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం, సర్వీసు నిబంధనల్ని ఉల్లంఘించే వైఖరిపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

ఆస్పత్రుల్లో దారితప్పి వ్యవహరిస్తున్న డాక్టర్ల వైఖరిని కట్టడి చేసే చర్యల్లో భాగంగా విశాఖ కేజీహెచ్‌లోని ఆర్థోపెడిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంపోలు అచ్యుతరావుపై చర్యలకు మంత్రి ఆదేశించారు. ఆ వైద్యుడిని తక్షణమే ఏలూరు ప్రభుత్వాస్పత్రికి బదిలీ చేయాలని, ఆయనపై వచ్చిన పలు ఫిర్యాదులపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డాక్టర్ అచ్యుతరావు వికలాంగులకిచ్చే సదరం సర్టిఫికెట్ల జారీలో అక్రమాలకు పాల్పడినట్టు, ఆపరేషన్లు చేయడానికి డబ్బు తీసుకోవడంతో పాటు ఆయన చేసిన శస్త్ర చికిత్సల్లో వైఫల్యాలు ఎక్కువగా ఉన్నట్టు ఆరోగ్యశాఖ గుర్తించింది.

వీటితో పాటు సహచర సిబ్బంది, వైద్య విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నట్టు, ఆస్పత్రి సూపరెంటెండెంట్, ఇతర సీనియర్ల ఆదేశాల్ని ఉల్లంఘిస్తున్నట్టు ఆరోపణలు రావడంతో మంత్రి చర్యలకు ఆదేశించారు. డాక్టర్ అనుచిత ప్రవర్తన, క్రమశిక్షణా రాహిత్యంవల్ల ప్రజలకు మెరుగైన సేవలందించే లక్ష్యం దెబ్బతింటుందంటూ, ఇలాంటి విషయాల్లో కఠిన చర్యలు ఎంతైనా అవసరమని మంత్రి పేర్కొన్నారు.

## తొలి ప్రాధాన్యతా ఓటుతో ఆలపాటిని గెలిపించాలి

- మాజీ మంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:** గత పాలకులు ప్రజల స్వేచ్ఛను హరించి, దుర్మార్గాలు.. అరాచకాలకు పాల్పడ్డారని, కూటమి ప్రభుత్వం ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను గౌరవిస్తూ పాలన సాగిస్తోందని శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఆలపాటికి మద్ధతుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఉపాధ్యాయులను ఉద్దేశించి పుల్లారావు మాట్లాడారు. పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు అందరికీ ఎంతో అవసరమని స్పష్టంచేశారు.

చాలీచాలని జీతాలతో జీవితాలు నెట్టుకొస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులకు మద్ధతుగా ప్రభుత్వం తరుపున తగిన సహాయసహకారాలు అందించడానికి నా వంతు కృషి చేస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. త్వరలో ప్రభుత్వం విడుదల చేయబోయే డిఎస్సీ నోటిఫికేషన్ ను అర్హులైన ప్రైవేట్ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజేంద్రప్రసాద్ కు తొలిప్రాధాన్యతా ఓటు



వేసి, కూటమి ప్రభుత్వ 8 నెలల పాలనకు మంచి విజయంతో సంఘీభావం తెలపాలని పుల్లారావు ఉపాధ్యాయులకు కోరారు. కార్యక్రమంలో జనసేనా ఇన్‌ఛార్జి తోట రాజా రమేష్, బీజేపీ నాయకులు జయరామి రెడ్డి, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మధుమాల రవి పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**మేడికొండూరు మండలం జంగంగుంట్లపాలెం గ్రామంలో KC రెడ్డి ఫార్మసీ కాలేజీ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కళాశాల అధ్యాపకులను కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.**

## ప్రభుత్వ శాఖల మధ్య భూవివాదాల సత్వర పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

- రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా

**అమరావతి, మహానాడు:** న్యాయపరమైన వివాదాలకు తావు లేకుండా ప్రభుత్వ శాఖల మధ్య నెలకొన్న భూసమస్యలకు ముగింపు పలికేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్టు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (భూపరిపాలన, సర్వే సెటిల్ మెంట్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, విపత్తుల నిర్వహణ), ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ ఆర్ పి సిసోడియా అన్నారు. అటవీ, రెవిన్యూ శాఖల మధ్య నెలకొన్న భూవివాదాల పరిష్కారం ధ్యేయంగా మంగళవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

రెవిన్యూ, సర్వే సెటిల్ మెంట్, అటవీ, మారిటైమ్ బోర్డు, ఎపిఐఐసి ఉన్నతాధికారులతో నిర్వహించిన ఈ సమావేశాన్ని భూపరిపాలన విభాగపు చీఫ్ కమీషనర్ జయలక్ష్మి సమన్వయ పరిచారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసినప్పుడే సరిహద్దు వివాదాలకు ముగింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఇబ్బంది కలిగిస్తున్న భూవివాదాలకు సత్వరమే పరిష్కారం చూపవలసి ఉందని, మంచి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం రాజాపురం గ్రామం మూలపేటలో 408.67 ఎకరాల ప్రభుత్వ భూమిని ఏపీ మారీటైమ్ బోర్డుకు బదలాయించే అంశాన్ని ఉన్నత స్థాయి సమావేశం చర్చించింది. సర్వే నెంబర్ 299, 304, 305లలోని ఈ భూమిలో మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణం చేయాలన్న ప్రతిపాదనకు



కమిటీ సమ్మతి తెలిపింది. ఈ భూమికి సంబంధించి అటవీ, రెవిన్యూ శాఖ మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించే దిశగా సిసిఎల్ఏ వ్యవహరించాలని సిసోడియా స్పష్టం చేశారు. మారీటైమ్ బోర్డు కోరుతున్న భూమిలో అటవీ భూమి కూడా ఉన్నందున ఆ శాఖకు ప్రత్యామ్నాయంగా ఎక్కడ భూమి చూపాలన్న దానిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.

నెల్లూరు రూరల్ మండలం అమనచర్ల గ్రామంలోని సర్వే నెంబర్ 303/1లోని 502.12 ఎకరాల భూమి విషయంలో ఎపిఐఐసి, అటవీ శాఖ మధ్య యాజమాన్య హక్కుల విషయంలో వివాదం నెలకొంది. సుదీర్ఘ చర్చ అనంతరం ఈ అంశం న్యాయ పరమైన వివాదాలతో అనుసంధానం అయిఉన్నందున ఈ అంశంపై మరింత స్పష్టత అవసరమని సమావేశం అభిప్రాయపడింది. మరింత సమాచారం, న్యాయ సలహా మేరకే తగిన చర్యలు తీసుకోవాలని సిసోడియా, జయలక్ష్మి స్పష్టం చేసారు.

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లి, శకునాల గ్రామాల పరిధిలోని 365.66 ఎకరాల విషయంలో నెలకొన్న సరిహద్దు వివాదంపై కూడా సమావేశం లోతుగా చర్చించింది. గని రిజర్వ్ ఫారెస్ట్ కు, అక్కడ నిర్మాణం కావాలసిన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు భూములకు మధ్య సరిహద్దు రేఖ పరంగా అస్పష్టత నెలకొంది. ఈ అంశంపై సిసోడియా స్పష్టత నిస్తూ రెవిన్యూ, అటవీ శాఖల సంయిక్త ఆధ్వర్యంలో రీసర్వే నిర్వహించాలని అదేశించారు. రికార్డులను పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని, సర్వే సమయంలో కలెక్టర్ క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవ స్థితి గతులను పరిశీలించి సిసిఎల్ఎకు నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (వైల్డ్ లైఫ్), చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ అజయ్ కుమార్ నాయక్, సర్వే సెటిల్ మెంట్ అదనపు సంచాలకుడు గోవిందరావు, కర్నూలు కలెక్టర్ రంజిత్ భాషా, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్, నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌తో వ్యవసాయం, పారిశ్రామిక, విద్య, వైద్య సేవల మెరుగు

- విలేఖరుల సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**గుంటూరు, మహానాడు:** గుంటూరు గడ్డ ఎందరో మహానుభావులు పుట్టిన నేల.. రాజకీయ చైతన్యానికి ముందుండే ప్రాంతంలో ప్రజాబడ్జెట్ పై సమీక్ష అంటే చాలా ఆనందంగా ఉంది. నిర్మల సీతారామన్ ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టారు. మహిళా శక్తిపై నమ్మకంతో మోదీ సీతారామన్‌కు ఆర్థిక మంత్రి గా అవకాశం ఇచ్చారు... 140 కోట్ల మంది ప్రజల ఆశలు ఆకాంక్షలు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమం వికసిత్ భారత్ లక్ష్యంగా రూపొందించిన కేంద్ర బడ్జెట్ పై పత్రిక విలేఖరుల సమావేశం భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజీలో జరిగింది. ముఖ్యఅతిథిగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విచ్చేసి, మాట్లాడారు. వికసిత భారత్ 2047 సాధనకు మోడీ వేసిన పునాది.

భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేలా బడ్జెట్ ప్రవేశ పెట్టారు. అన్ని వర్గాల వారికి మంచి చేసేలా నిర్ణయాలు తీసుకోవటం సాహసోపేతమని నాయుడు అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే.. పేదలు, యువకులు, రైతులు, మహిళలను ప్రధాన పునాదులు గా తీసుకుని బడ్జెట్ రూపకల్పన జరిగింది.




వ్యవసాయం, చిన్న పరిశ్రమలు, పెట్టుబడులు, ఎగుమతులు ప్రధాన రంగాలుగా బడ్జెట్ రూపకల్పన, మారుతున్న కాలంలో వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించాలని బడ్జెట్లో అనేక పథకాలు రూపకల్పన చేశాం.

వ్యవసాయం, పారిశ్రామిక, విద్య, వైద్యం పై ప్రధాన దృష్టి పెట్టిన బడ్జెట్. దేశంలో వెనుకబడిన 100 జిల్లాలు ఎంచుకుని ధన ధాన్య పథకం ద్వారా విత్తనాల నుంచి మార్కెట్ సౌకర్యాల వరకూ కల్పించేలా చర్యలు. వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే ఈ పథకం లక్షం. రైతుల రుణ పరిమితి రూ.5 లక్షలకు పెంచారు. పంటల బీమా ను సమర్థంగా అమలు చేసేలా పసల్ బీమా పథకం అమలు.

చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వటం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే చర్యలు. ఎంఎస్ఎంఈ లకు క్రెడిట్ కార్డులు జారీ చేశాం. అంకుర పరిశ్రమలకు రూ10 వేల కోట్ల రూపాయల బడ్జెట్. పది వేల మంది మహిళలను గుర్తించి వారిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేలా కార్యాచరణ. మోదీ వల్ల భారత దేశ బ్రాండ్ ఇమేజ్ చాలా బాగా పెరిగింది. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎంతో మంది మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీ రంగాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు. దేశంలో ఐదు చోట్ల కృత్రిమ మేథ కేంద్రాల ఏర్పాటు. ఏపీలో కూడా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం.

ప్రపంచంలో ఉన్న అవకాశాలు యువత సద్వినియోగం చేసుకోవటానికి నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యం. పాఠశాల స్థాయిలోనే పిల్లల్లో సృజనాత్మకత పెంచేలా అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు.

దేశంలో తయారయ్యే ఉత్పత్తుల ఎగుమతులు పెంచటానికి ప్రత్యేక మిషన్. విద్య, వైద్య రంగాలకు ఫోకస్ చేయటానికి చర్యలు.

ఆదాయపు పన్ను శ్లాబ్ లలలో విప్లవాత్మక నిర్ణయం. 12 లక్షల ఆదాయం వచ్చే వారికి పన్ను లేకుండా చేశారు. మధ్య తరగతి వర్గాల వారికి ఈ నిర్ణయం ఎంతో మేలు చేస్తుంది.

విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు పనులు మొదలయ్యాయి. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక నెరవేరనుంది. వైసీపీ హయాంలో కనీసం రైల్వే జోన్ కు భూ కేటాయింపు చేయలేదు. కూటమి ప్రభుత్వం రాగానే భూమి కేటాయించడంతో ప్రధాని మోదీ నూతన రైల్వే జోన్ కు శంకుస్థాపన చేశారు. ఐదేళ్లు వైసీపీ చేయలేని పని ఏడు నెలల్లో కూటమి ప్రభుత్వం చేసింది. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగకుండా అపివేశాం. నష్టాల్లో ఉన్న ఉక్కు పరిశ్రమ ను నిలబెట్టేందుకు చంద్రబాబు ఎంతో కృషి చేశారు. విశాఖ ఉక్కు కు కేంద్రం సహకరించి రూ 10 వేల 400 కోట్లు మంజూరు చేసింది. జగన్ చేసిన విధ్వంసం కారణంగా ఏపీ 20 ఏళ్లు వెనక్కు పోయింది

17 ఏళ్ళ తర్వాత బీఎస్ఎన్ఎల్ లాభాల్లోకి వచ్చింది సింధియా పెమ్మసాని నాయకత్వం వల్ల. వేగంగా ఎదుగుతున్న రంగం పౌర విమానయాన రంగం. 2014 నుండి ఇప్పటివరకు ప్రయాణికుల సంఖ్య డబుల్ అయింది

విలేఖరుల సమావేశంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు జూపూడి రంగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, పశ్చిమ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గళ్ళా మాధవి నసీర్ అహ్మద్, పొన్నూరు శాసన సభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర, పత్తిపాడు శాసన సభ్యుడు రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.







## వేల ఏళ్ళుగా సనాతన ధర్మం పరిఢవిల్లుతోంది

- సనాతన ధర్మం భారతీయులందరి ఏకత్వం
- దేశంలో సగం జనాభా పుణ్య స్నానాలు ఆచరించడం గొప్ప విషయం
- యోగి ఆదిత్యనాథ్ సర్కారు ఏర్పాట్లు భేష్
- మహా కుంభమేళాలో సతీసమేతంగా పుణ్యస్నానం ఆచరించిన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**ప్రయాగ్‌రాజ్:** "వేల ఏళ్ళుగా కుంభమేళా జరుగుతున్నట్టు చరిత్ర చెబుతోంది. నేను గతంలో ఒక యోగి ఆత్మకథ అనే పుస్తకం చదువుతున్నప్పుడు దానిలో కుంభమేళా గురించి వివరిస్తూ ఉన్న వాక్యాలు చదివాను. సుమారు మూడు దశాబ్దాలుగా కుంభమేళాను గమనిస్తున్నాను. ప్రతిసారీ రావాలని భావించినా కుదరలేదు. ఇప్పుడు మహా కుంభమేళాకు రావడం చాలా ఆనందం కలిగిస్తోంది" అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో మంగళవారం సాయంత్రం మహా కుంభ మేళాకు పవన్ కల్యాణ్,



అనా కొణిదెల దంపతులు హాజరై పుణ్య స్నానం ఆచరించారు. అనంతరం త్రివేణి సంగమానికి హారతులిచ్చారు. అకీరా నందన్, త్రివిక్రమ్, ఆనంద సాయి పుణ్య స్నానాలు ఆచరించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "భారతీయులంతా విభిన్నమైన జాతులు, తెగలు, సంప్రదాయాలను ఆచరిస్తున్నప్పటికీ సనాతన ధర్మం విషయంలో మాత్రం ఏకమవుతారు. దేశం విష



యంలో భిన్నత్వంలో ఏకత్వం ఎలా పని చేస్తుందో ధర్మం విషయంలో కూడా భారతీయుల్లో అదే రకమైన ఏకత్వం పనిచేస్తుంది. వేల ఏళ్ళుగా సనాతన ధర్మం వర్థిల్లుతోంది. సనాతన ధర్మం ఇలాగే భవిష్యత్తులోనూ పరిఢవిల్లాలి. దాదాపు దేశంలో సగం జనాభా కుంభమేళాకు తరలి రావడం చాలా పెద్ద విషయం. ప్రపంచంలో ఇలాంటి మహా కార్యక్రమం ఇప్పటివరకు జరగలేదు. ఇది సనాతన ధర్మం ఆచరించే ప్రతి ఒక్కరి మహా పండుగగా భావిస్తున్నారు.

దేశంలోని నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించి వెళ్ళడం మహా అద్భుతం. 50 రోజులుగా 50 కోట్ల మందికి పైగా పుణ్యస్నానాలు ఆచరించిన మహా కుంభ మేళా లో జరిగిన కొన్ని సంఘటనలు దురదృష్టకరం. సనాతన ధర్మాన్ని పాటించే వారిపైన, సనాతన ధర్మాన్ని నమ్మే వారి పైన ఇలాంటి సమయంలో కొందరు నేతలు ఇష్టానుసారం మాట్లాడటం బాధ్యతారాహిత్యమే. మహా కుంభ మేళా నిర్వహణలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పని చేస్తోంది. ఒక భారీ సమూహం ఒక చోట గుమి కూడినప్పుడు కొన్ని దురదృష్టకర సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి. దాన్ని మొత్తంగా సనాతన ధర్మానికి ఆపాదించి, ఆ ధర్మాన్ని నమ్మేవారిపై, సనాతన ధర్మంలో ఆచరించే సంప్రదాయాల నిర్వహణ గురించి ఇష్టానుసారం వ్యాఖ్యానించడం సబబు కాదు. ఇలాంటి దుర్ఘటనలు ఇతర మత ధర్మాలను పాటించే కార్యక్రమాల్లో జరిగితే రాజకీయ నాయకులు ఇలాగే స్పందించేవారా?

ఏదైనా దుర్ఘటన జరిగినప్పుడు ఏదో ఒకటి మాట్లాడటం సులభం. కేవలం హిందూ సంప్రదాయాలు, సనాతన ధర్మం కార్యక్రమాల నిర్వహణలో ఏదైనా దుర్ఘటన జరిగితే వెంటనే నాయకులు మాట్లాడటం మొదలుపెడతారు. పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, పక్కాగా తగిన సౌకర్యాలు కల్పించినా, ఒక్కోసారి అనుకోని విధంగా ఘటనలు జరగడం బాధాకరం. ఇటీవల తిరుపతిలో జరిగిన దుర్ఘటనకు ముందు కూడా పక్కాగా ఏర్పాట్లు చేసినా ఒకేసారి సమూహంలో వచ్చిన కదలిక వల్ల తొక్కిసలాట చోటు చేసుకుంది. ఇలాంటి దుర్ఘటనలు దేశంలో ఏ ప్రాంతంలో జరిగినా అక్కడ పరిస్థితిని అర్థం చేసుకొని స్పందిస్తే బాగుంటుంది. సనాతన ధర్మం నమ్మే వారి మనోభావాలను దెబ్బ తీసేలా మాట్లాడడం మంచిది కాదు" అని పవన్ కల్యాణ్ అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ బుధవారం 19, ఫిబ్రవరి 2025 ‖






## వాస్తవికంగా ఏఐ టెక్నాలజీ

ప్రస్తుతం సోషల్ మీడియా ఏ రేంజ్‌లో మారిపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వల్ల క్రియేటివ్ వీడియోలు విపరీతంగా పెరిగాయి. సెలబ్రిటీల లుక్స్ మార్చడం, పాత సినిమాలను నయా తరహాలో రీ క్రియేట్ చేయడం, ఫన్నీ ఎడిట్స్ చేయడం రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా 'స్పిరిట్' సినిమా మీద ఓ ఏఐ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు సినిమా లవర్స్‌కి మంచి ఎంటర్టైన్‌మెంట్ అందిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రూపొందుతున్న 'స్పిరిట్' మూవీ గురించి తెలిసిందే. ఇందులో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించబోతున్నాడు. ప్రాజెక్ట్ అధికారికంగా అనౌన్స్ అయినప్పటి నుంచే ఇందులో విలన్ ఎవరు? అనే చర్చ నడుస్తూనే ఉంది. అయితే కొంతమంది అభిమానులు కొరియన్ నటుడు డాన్ లీ (డాంగ్ సియోక్) అయితే బాగుంటుందని అప్పటినుంచి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు వారి ఊహకు ఏఐ టచ్ ఇవ్వడంతో అందరికీ నవ్వులు పుట్టిస్తోంది. ఈ వైరల్ వీడియోలో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్‌కి కథ చెబుతున్నట్లు చూపించారు. తరువాత యాక్షన్ మోడ్‌లోకి వెళ్లి, పోలీస్ గెటప్‌లో ప్రభాస్‌ను శత్రువులతో తలపడేలా సీన్ కట్ చేశారు. అంతలో డాన్ లీ విలన్ ఎంట్రీ. ఇద్దరి మధ్య చిన్న ఫైట్ సీక్వెన్స్‌లను కలిపి ఏఐ టెక్నాలజీతో వాస్తవికంగా తీర్చిదిద్దారు. అయితే ఇదే ఫన్నీగా మారిపోయింది. కట్ చేస్తే.. షూటింగ్ పూర్తయిన తర్వాత ప్రభాస్ ఇంట్లో ఫుడ్ సీన్. షూటింగ్ లోభాలు తిన్న డాన్ లీ, ప్రభాస్ ఇంట్లో అతిథిగా వచ్చి రుచికరమైన భోజనాన్ని ఎంజాయ్ చేస్తున్నట్లు చూపించారు. ప్రభాస్ సినిమాల షూటింగ్‌కి ప్రత్యేకంగా ఫుడ్ స్పెషల్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంటుంది కాబట్టి, ఇదీ సహజంగా కనెక్ట్ అయ్యేలా ఉంది. డాన్ లీ భీకరమైన విలన్ అయినా ఫుడ్ ముందు మాత్రం పూర్తిగా ఓడిపోయినట్లు వీడియో కట్ చేయడం మెయిన్ హైలైట్.



## హిట్3లో అడవిశేష్

నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా హిట్ ది థర్డ్ కేస్. శైలేష్ కొలను దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను నాని తన సొంత బ్యానర్ అయిన వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న విషయం తెలిసిందే. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా మే 1 న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ గా ఆడియన్స్ నుంచి మంచి ఆదరణ పొందిన హిట్ ఫ్రాంచైజ్ సిరీస్ నుంచి ఎప్పుడెప్పుడు మూడో భాగం రిలీజవుతుందా అని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న హిట్3పై అందరికీ భారీ అంచనాలే ఉన్నాయి. దీంతో హిట్3 ను నాని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. హిట్ ది ఫస్ట్ కేస్ లో విశ్వక్ సేన్ హీరోగా కనిపించగా, హిట్ ది సెకండ్ కేస్ లో అడివి శేష్ హీరోగా కనిపించాడు. ఇప్పుడు హిట్ ది థర్డ్ కేస్ లో నాని నటిస్తున్నాడు. హిట్3లో నాని అర్జున్ సర్కార్ గా చాలా పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించనున్నట్టు హిట్2 క్లైమాక్స్ లోనే క్లారిటీ ఇచ్చారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ దాదాపు క్లైమాక్స్ దశకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం, హిట్3లో అడివి శేష్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు తెలుస్తోంది. అడివి శేష్ కోసం హిట్3 లో డైరెక్టర్ శైలేష్ చాలా బలమైన పాత్ర రాశాడని, ఆ పాత్ర కనిపించినప్పుడు ఆడియన్స్ తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు హిట్3పై అంచనాలు ఇంకాస్త పెరిగాయి. సరిపోదా శనివారం సినిమాతో సక్సెస్ అందుకున్న నాని, ఇప్పుడు హిట్3 సినిమాను చేస్తూనే మరోవైపు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ సినిమాను చేస్తున్నాడు.



## బ్లాక్‌లో బాలన్

భూల్ భూలైయా 3-లో నటించిన విద్యాబాలన్ అత్యుత్తమ నట ప్రదర్శనతో హృదయాలను గెలుచుకున్నారు. కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించిన బాలన్, ఈసారి కూడా పెద్ద తెరపై వైవిధ్యమైన పాత్రతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇది బాలన్ కి కెరీర్ పరంగా చాలా కీలకమైన సమయం. వరుసగా సినిమాలకు సంతకాలు చేస్తోంది. అదే సమయంలో బాలన్ వరుస ఫోటోషూట్లు వెబ్‌లో దుమారం రేపుతున్నాయి. ఈ బ్యూటీ తదుపరి ఏ సినిమాలో నటిస్తోంది అనేది అటుంచితే, ఇప్పటికి ఘాటైన ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్‌లో తన బోల్డ్ ఇమేజ్ ని కాపాడుకుంటోంది. తాజాగా విద్యా బాలన్ తన టోన్డ్ బాడీ అందాలను ఆవిష్కరిస్తూ గుబులు రేపుతోంది. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు నెట్‌లో వైరల్‌గా మారుతోంది. కాంజీవరం చీరలో లేదా బ్రీజీ లినెన్ చీరలో కనిపించినా బాలన్ కి అవి వందశాతం యాప్ట్. కానీ అందుకు భిన్నంగా పూర్తి మోడ్రన్ దుస్తుల్లోను బాలన్ అంతే అందంగా కనిపిస్తుంది. ఈ బ్యూటీ మోడ్రన్ అటైర్ కి అంతే బాగా సూటబుల్. విద్యా బాలన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఎథ్నిక్ ఫ్యాషన్ బ్రాండ్ - షోబితం- బెంగళూరు స్టోర్ ఇటీవల ప్రారంభమైంది. అక్కడ అభిమానులు చీరలు ధరించి కనిపించారు. బనారసి సిల్క్ చీర ధరించి, తన అమ్మమ్మ తన మొదటి చీరను బహుమతిగా ఇచ్చిన జ్ఞాపకాలను, ముంబైలోని చెంబూర్‌లో పెరిగిన జ్ఞాపకాలను బాలన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంది. మీ సినిమాల విషయానికి వస్తే, లుక్ పరంగా తీసుకునే జాగ్రత్తలు ఎలా ఉంటాయి? అని తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించగా బాలన్ సమాధానం ఆలోచింపజేసింది. నేను ఒక పాత్రపై పని చేస్తున్నప్పుడు, ఆ పాత్ర ఏమి ధరిస్తుందో నిర్దేశిస్తుంది. నాకు కచ్చితంగా ఒక ధృక్కోణం ఉంటుంది. ప్రతి సినిమాలో నేను వేరే పాత్రను పోషిస్తున్నప్పటికీ, నా వ్యక్తిత్వానికి సరిపోని వస్తువులను నేను ధరించలేను.




### వాయు వేగంతో

## మెగా ప్రాజెక్ట్


మెగాస్టార్ చిరంజీవి 157వ చిత్రం అనీల్ రావిపూడి దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. వేసవిలో సినిమా మొదలవుతుందని ఇప్పటికే చిరంజీవి ప్రకటించారు. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. ఈ నేపథ్యంలో అనీల్ ప్రీ ప్రొడక్షన్ పనులు మరింత వేగవంతం చేసాడు. చిరంజీవి విశ్వంభర షూటింగ్ కూడా క్లైమాక్స్‌కి రావడంతో? వీలైనంత త్వరగా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలని అనీల్ రేయింబవళ్లు ఇదే ప్రాజెక్ట్ పై పని చేస్తున్నాడు. దీనిలో భాగంగా ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. భీమ్స్ నాలుగు పాటలకు సంబంధించి కంపోజింగ్ కూడా పూర్తి చేసాడని సమాచారం. అటు నటీనటుల ఎంపిక పనులు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయి. ఇది పూర్తిగా కామెడీ ఎంటర్ టైనర్ అని చిరంజీవి లీక్ ఇచ్చేసారు. మెగాస్టార్ కూడా కామెడీ జనాల్లో సినిమాలు చేసి చాలా కాలమవుతుంది. దీంతో ఆయా పాత్రలకు ...చిరంజీవి టైమింగ్ ని మ్యాచ్ చేసే నటీనటుల్ని ఎంపిక చేస్తున్నారు. అనీల్ సినిమా అంటే బడ్జెట్ లోనే ఉంటుంది. ఓవర్ ది బడ్జెట్ ఎప్పుడూ ఉండదు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు తెచ్చే కథలే అనీల్ సక్సెస్ అన్నది తెలిసిందే. తాజాగా మెగాస్టార్ ప్రాజెక్ట్ విషయంలోనే అనీల్ అదే స్ట్రాటజీతో ముందుకెళ్తున్నారుట. ప్రీ ప్రొడక్షన్ పనుల కోసం అనవసరమైన , అదనపు ఖర్చులు లేకుండా పిన్ టూ పిన్ జాగ్రత్త పడుతున్నాడుట. నిర్మాత పెట్టే ప్రతీ రూపాయికి అనీల్ జవాబు దారీ తనంతో ఎంతో జాగ్రత్తగా ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది.






## గ్లోబల్‌స్టార్ కోసం లెక్క తప్పుతున్నాడా?

లెక్కలమాస్టర్ లెక్కే వేరు. ఆయన ఏది చేసినా ఒక లెక్క ప్రకారమే చేస్తారు. ఇంతకీ ఏమిటా లెక్క అంటే... సుకుమార్ కు ఓ స్పెషాలిటీ ఉంది. తన సినిమాల్లో హీరో పక్కన ఒక్క హీరోయిన్నే చూపిస్తాడు. ఇంకా చెప్పాలంటే ఇద్దరు హీరోలకు ఒక్క హీరోయిన్నే తీసుకుంటాడు. అంతేకాదు, తాను ఇప్పటివరకు చేసిన ఏ సినిమాలోనూ సుకుమార్ ఆల్రెడీ వర్క్ చేసిన హీరోయిన్ తో మళ్లీ వర్క్ చేయలేదు. పుష్ప సినిమా విషయం వేరు. ఎందుకంటే పుష్ప కథను ముందుగా ఒకే సినిమాగా రిలీజ్ చేద్దామనుకున్నారు కానీ నిడివి ఎక్కువ అవడంతో పుష్ప2 కూడా చేయాల్సి వచ్చిందని సుకుమార్ ఆల్రెడీ చెప్పాడు. కాబట్టి పుష్ప1, పుష్ప2లో రష్మిక నటించింది కదా అనే అవకాశం లేదిక్కడ. అది మొత్తం ఒకే కథ కాబట్టి ఆ కథలో రష్మికనే కనిపించింది. అల్లు అర్జున్ తో కలిసి పుష్ప2 తో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న సుకుమార్, ఆ సినిమాతో బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించాడు. పుష్ప2తో సుకుమార్ రేంజ్ ఇంటర్నేషనల్ లెవెల్ లోకి వెళ్లింది. పుష్ప2 తర్వాత సుకుమార్ తన తర్వాతి సినిమాను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో చేయనున్నాడనే విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా గురించి ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ మూవీ కోసం సుకుమార్ ఇప్పటివరకు తాను పాటిస్తున్న హీరోయిన్ సెంటిమెంట్ ను పక్కనపెట్టబోతున్నాడని తెలుస్తోంది. రామ్ చరణ్ తో సుకుమార్ చేయబోయే పాన్ ఇండియా మూవీ కోసం హీరోయిన్ గా పుష్ప హీరోయిన్ అయిన రష్మిక మందన్నాని తీసుకోవాలని సుకుమార్ ఆలోచిస్తున్నాడట. ఆయనకు హీరోయిన్ ను రిపీట్ చేయడం ఇష్టం లేకపోయినా పుష్ప1, పుష్ప2లో రష్మిక నటనకు ఫిదా అయిన సుకుమార్, రామ్ చరణ్ కోసం తన సెంటిమెంట్ ను పక్కనపెట్టి మరీ రష్మికను తీసుకోవాలనుకుంటున్నాడట. దానికి తోడు రష్మిక కు కూడా ఎలాగూ నేషనల్ వైడ్‌గా మంచి గుర్తింపు ఉంది కాబట్టి ఆమె ఈ సినిమాలో నటిస్తే సినిమాకు కూడా ప్లస్ అవుతుంది.





## ఖైదీ2లో విశ్వనటుడు

ఖైదీ 2 పనులు దర్శకుడు వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. లోకేష్ కూలీ షూటింగ్ నుంచి రిలీవ్ అవ్వగానే? పూర్తి స్థాయిలో ఖైదీ 2 వర్క్ లో బిజీ అవుతారు. అయితే ఈలోగా బ్యాకెండ్‌లో పూర్తి చేయాల్సిన పనులన్నింటిని అతడి టీమ్ ముగిస్తుంది. దీనిలో భాగంగా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.

ఇప్పటికే సినిమాలో రోలెక్స్ పాత్రలో యధావిధిగా సూర్య కంటున్యూ అవుతాడనే ప్రచారంలో ఉంది. తాజాగా ఖైదీ2-లోకి విశ్వనటుడు కమల్ హాసన్ కూడా ఎంట్రీ ఇస్తున్నట్లు సమాచారం. ఇందులో కమల్ హాసన్ ఓ గెస్ట్ రోల్ పోషిస్తున్నారుట. ఈ సినిమా క్లైమాక్స్ లో - విక్రమ్ 2కి లీడ్ ఇచ్చేలా కమల్ హాసన్ పాత్ర ఉంటుందని అంటున్నారు. దానికి సంబంధించి తలపతి విజయ్ తో వాయిస్ ఓవర్ ఇప్పించాలని లోకేష్ ప్లాన్ చేస్తున్నాడుట. - ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ యూనివర్శ్ నుంచి వస్తోన్న చిత్రమిది. ఖైదీ 2కి ఎలా లింక్ అయ్యాయి? అన్నది లోకేష్ చూపించనున్నాడుట. దీనిలో భాగంగానే రోలెక్స్ రోల్ ఎంటర్ అయింది. విక్రమ్ ని కూడా అందుకే తెరపైకి తెస్తున్నారు. ఇంకా సినిమాలో చాలా పాత్రలు ఎంటర్ అయ్యే అవకాశం ఉంది. వాటితో పాటు కొత్త పాత్రలు అదనంగా కలుస్తాయి. అందతా స్క్రిప్ట్‌ని బట్టి ఉంటుంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144